కార్యక్రమంలో పాఠశాల పిల్లలు సూర్య నమస్కారం, దశవతారం, కథలు, శ్లోకాలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో తానా సౌత్ వెస్ట్ రీజియన్ 8 విభాగాల పోటీ విజేతలను ప్రకటించింది. పద్మశ్రీ బాలసుబ్రమణ్యంగారికి బాలూగారి పాటలతో, పద్మశ్రీ శోభానాయుడు గారికి ఆమె విద్యార్థులు కుచిపుడి నృత్యంతో నివాళులు అర్పించారు.







# WE ARE LOOKING

CURIE LEARNING

*learning with the leader ...*

## for FRANCHISEE PARTNERS



Curie Learning is a leading provider of customized after school learning programs for students Pre-K through high school.

**Our Programs:**

- K to Grade 7 Advanced Math & English program
- Specialized coaching for Magnet / Gifted and Talented School Entrance
- SAT / PSAT / ACT Specialized Coaching
- Creative English Writing
- Competitive Math Coaching
- S T E M Programs and other Academic Camps

### OTHER LOCATIONS

| | |
|---|---|
| **Gainesville - VA** | gainesville.va@curielearning.com |
| **Ellicott City - MD** | ellicottcity.md@curielearning.com |
| **German Town - MD** | germantown.md@curielearning.com |
| **Edison - NJ** | edison.nj@curielearning.com |
| **Exton - PA** | exton.pa@curielearning.com |
| **Cumming - GA** | curie.atlanta@gmail.com |
| **Frisco - TX** | frisco.tx@curielearning.com |
| **Troy - MI** | troy.mi@curielearning.com |
| **Plymouth - MN** | plymouth.mn@curielearning.com |
| **Richmond - VA** | richmond.va@curielearning.com |
| **Apex - NC** | apexcurie@gmail.com |
| **Sunnyvale - CA** | sunnyvale.ca@curielearning.com |

**To know more about franchisee opportunity write to :**

**rao@curielearing.com**

**or call on**

**703 582 0436 or 703 762 6120**

**Corporate Centers**

HERNDON.VA : herndon.va@curielearning.com
SOUTHRIDING.VA : southriding.va@curielearning.com
ASHBURN.VA : ashburn.va@curielearning.com

www.curielearning.com


**One stop solution for your child's academic needs...**


# TANA Public Speaking Classes for Youth and Adults in association with International STEM Academy


Public speaking has been deemed important for various reasons including personality development, making connections with influential talk and having the ability to motivate change and make a difference. In order to encourage and improve our community youth and adults, Telugu Association of North America (TANA) in association with International STEM Academy (ISA) conducted Public Speaking Classes for Youth and Adults.


This 4-week program was conducted for different age groups (Grade Level 1 -3; Grade Level 4 - 6; Grade Level 7 - 12; and Adults) and we received huge response from all ages with around 1400 registrations. Without communication skills, the ability to progress in the working world and in life, itself, would be nearly impossible. Public speaking is one of the most important and most dreaded forms of communication. In these sessions, the top-notch instructors from International STEM Academy covered overcome fear/sharpening writing skills, increase self-confidence, present from power point and poster, learn about body language and voice projection, orate comfortably and authoritatively Infront of public, equip yourself with the knowledge to structure and a speech effectively, and give yourself the tools to make anyone standout in any group setting.

We received very good positive feedback from attendees, parents of the kids and adults. At the end of these sessions' attendees were able to create and present messages in public speaking settings, analyze audience demographic and psychographic information to create audience-centered messages, come up with strategies and skills






to manage communication anxiety, and create and present well-organized presentations using digital and non-digital tools. Some of the participants did a 3-minute presentation at the end of these sessions regarding how these TANA Public Speaking classes helped them to make a good public speaker and presenter.

This event was conducted and coordinated by Kiran Gogineni(South East RC), Srinivas Lavu(Board Director), Vinay Maddineni(Councilor-at-Large), Venkata Ramana Yarlagadda(Foundation Trustee), Bharath Maddineni and Raja Kasukurthi (New Jersey RC). TANA leadership appreciated International STEM Academy for providing Public Speaking skill enhancement classes to the Telugu community through TANA platform. Special Thanks to Mr. Jay Talluri (President) and Anjaiah Chowdary Lavu (Executive Vice President) for encouraging these kinds of sessions to empower the Telugu community.

# Making Holiday Cards & Crafts Workshop

Make being home for the holidays even more festive and cozy with a handmade moment. Crafting holiday cards is one of our kid's favorite ways to kick off the season and to connect with loved ones from afar. To encourage our community kids, TANA conducted 2-day free 'Making Holiday Cards & Crafts' workshop for kids ages between 5 and 12 in association with imaginations2 craeation.org. TANA North West Regional Coordinator Devendra Lavu and TANA New Jersey Regional Coordinator Raja Kasukurthi organized this online zoom workshop and Sindhu Surapaneni taught this fun filled workshop session to kids.

First, we started off with some adorable homemade Christmas cards using some construction paper, washi tape and creative holiday art. To make this simple holiday card, kids started by folding a piece of card stock in half and decorate with some festive washi tape. Kids added their festive art work to cards and write simple holiday messages on the card with colorful holiday sketches. All





the kids showed lot of creativity by doing this card making and enjoyed workshop with smiles.


We think crafting at home is all about making memories. On day 2, kids made holiday and winter crafts with construction paper and colored them with their imagination and creativity. Kids learned how to make snowflakes with paper, Christmas tree with construction paper, and hanging winter ornaments for home and window decorations. Kids were very happy to make holiday crafts and show their creativity to the world.

TANA received lot of positive comments from kids and parents regarding this workshop and several parents asked to continue with these kind kids' creative sessions. Thanks to TANA President Jay Talluri, Executive Vice President Anjaiah Chowdary Lavu, Secretary Ravi Potluri, Treasurer Sateesh Vemuri for encouraging to do these kinds of workshops to improve creative skills in kids and thanks to Sowmya Surapaneni, Padma Bhogavalli, Srinivas Oruganti and Sai Paleti for coordinating this workshop. Special thanks to Sindhu Surapaneni for coming forward to do this creative holiday cards and crafts workshop and spread the holiday spirit.

# *Informative Webinar on New $900 billion COVID Stimulus Package for Small Businesses and Individuals*

TANA organized an informative webinar on New $900 billion COVID Stimulus package for Small Businesses and Individuals passed by Senate and Congress in association with Anil Grandhi, CPA, AG FINTAX CEO. Lot of people attended this webinar and asked several questions regarding the new Stimulus package and Anil Grandhi patiently answered all the question. This event was coordinated by New Jersey Regional Coordinator Raja Kasukurthi and New York Regional Coordinator Sumanth Ramsetti.

This webinar discussed how the latest stimulus package would send the much-needed new federal assistance to households, small businesses and health-care providers. Attendees received the information about following topics.





### *Business*

- The second round of PPP loans for qualifying small businesses
- Forgiveness simplification for PPP loans of $150,000 or less
- Deductibility of expenses paid for with PPP funds may be included
- Provides $20 billion to restart and extend EIDL grants
- $15 billion grant program for live venues, theatres, museums, zoos

### *Individual*

- Stimulus checks of up to $600 per adult and child
- Enhanced unemployment benefits
- Improved Earned Income Tax Credit & Child Tax Credit that allows a look back to 2019 income
- 100% deduction for business meal expenses for 2021 and 2022

Thank you Mr. Anil Grandhi for coming forward to do this on TANA platform and Thanks to TANA Executive Vice President Mr. Anjaiah Chowdary Lavu for giving introduction about this webinar. Thanks to President Mr. Jay Talluri, Secretary Mr. Ravi Potluri, Treasurer Mr. Sateesh Vemuri and entire TANA leadership for encouraging this kind of webinars which helps community.




Please watch the following recorded video on TANA YouTube channel in case if any missed the session.

**https://youtu.be/kVp-Jun9R1I**

# New Jersey TANA team Food Donation to Local Food Pantry



TANA New Jersey team did food drive in Voorhees, South Jersey to MVP Foundation who helps people in need. We have donated $1000 worth of food supplies to that local food pantry. With this food donation The MVP foundation was able to provide food to 15 families with children. Enough food for approximately two weeks was provided and the families were receptive and grateful.

MVP Foundation founder and Executive Director Dr. Sharon Stone said that in her comments "I applaud the work of TANA organization to bring peace, love and sustainability to all in need". Thank you, New Jersey Coordinator Raja Kasukurthi and Sai Jarugula, for coordinating this food drive. Thank you, TANA, Secretary Mr. Ravi Potluri for coming to the event and encouraging all volunteers. Thank You Nagaraju Nalajula, Rama Muddana, Sudhakar Kandhayala, Phani Varanasi, Sateesh Ravula, Yuvaraj Jayaraman, Naresh Polavaram, Siva Ganguri, Sai Jarugula for coordinating and helping this food donation event.








to TANA President Mr. Jay Talluri, TANA Executive Vice President Anjaiah Chowdary Lavu, TANA Community Services Coordinator Mr. Malli Vemana and TANA Cares Chair Mr. Joegeswara Rao Peddiboyina for support and guidance.

# TANA-NW, Portland Event

TANA NW volunteers from Portland, OR distributed pizza meals for homeless at the Salvation Army. Thank you to our generous sponsors- Lakshmi and Brahmaiah Patibandla for sponsoring lunch on 19th December, and Triveni and Mrudula Beesetti for sponsoring Christmas lunch on 25th December, 2020.

A special note of thanks to our coordinators, Devendra Lavu, Regional Coordinator NW, Rajendra Pendurthy and Padma Bhogavalli for all the background work.




# Charlotte TANA Food Drive

Part of the TANA Cares Food Drive in 150 Locations for meals feeding the homeless and hungry people, the Charlotte region TANA team provided pizza meals for 250 People (100 Pizzas and 500 Wings) on December 12th to homeless shelter residents @Urban Ministries during the covid-19 crisis and the Holiday Season.

Naga Panchumarthi, Malli Vemana, Satya Vemuru, Anne Ramana, Partha Gunichetty, and Pattabhi Kantamneni participated in the Event.




Thanks to the donors (Ramana Anne, Tagore Mallineni, Naga Panchumarthi, Pattabhi Kantamneni, Malli Vemana, Chandu Gorre-pati) for showing com-passion and making a difference by supporting TANA Cares Food Drive.

Thanks to the Tana Leadership Team and Malli Vemana (TANA Community Services Coordinator).

HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS



AROUND THE WORLD
SHIPPING

3-5 Days Door to Door Delivery

Medicines | Food Items | Clothes | Gift Items | And Many More

CALL US NOW AT
+1 (470) 384-9581

HANUMA VEGA
INTERNATIONAL COURIER AND LOGISTICS

# Dedicated Quarantine:)

*Tanvi Popuri*

*A door that never opened*
*Intricate to apprehend*
*Locked even on the weekend*
*Not trying to offend*
*Come outside I recommend*
*But shut their door and always fend*
*Not one wink where they transcend*
*Is it a cinch for them to mend?*
*Don't step out to spend*
*Ignore also a best friend*
*Even parties they don't attend*
*How much do they need to defend?*
*Can't comprehend what they intend*
*I wonder who has to descend*
*For an unlocked door, they need a godsend*
*Why? I tried not to extend*
*They said 'indoors' until the virus will end!*

## తానా - మంచి పుస్తకం ఆధ్వర్యంలో

# బాల సాహిత్య రచనల ఆహ్వానం - 2021

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA) తెలుగు భాష సంరక్షణ, పరివ్యాప్తి కోసం వివిధ సాహిత్య కార్యక్రమాలు చేపడుతోంది. అందులో భాగంగా పిల్లలు చదువుకునే పుస్తకాలను రాసే రచయితలను ప్రోత్సహించడం కోసం బాలసాహిత్య రచనల పోటీ – 2021ని మంచి పుస్తకం (హైదరాబాద్) సంస్థతో కలిసి నిర్వహిస్తోంది.

**యాభై వేల రూపాయలు బహుమతిగా గల ఈ పోటీలు కింద వివరించిన పద్ధతిలో జరుగుతాయి.**

**రూపం:** నవల, సచిత్ర నవల లేదా కామిక్ స్ట్రిప్/ గ్రాఫిక్ నవల, కథా గుచ్ఛం (ఇందులోని పాత్రలు మారకుండా కథలు స్వతంత్ర ఎపిసోడ్‌లలాగా ఉండాలి).

**అంశం:** ఆధునిక సాహస, హాస్య, కాల్పనిక విజ్ఞాన (modern day adventure, humour and science fiction), సమకాలీన సమాజంలో కౌమార వయస్సు బాలలు (coming of age).

**ఉద్దేశం:** పిల్లల్లో పఠనాసక్తిని, పుస్తకాలు చదవటాన్ని, పుస్తకాల పట్ల ఇష్టాన్ని పెంపొందించడం.

**బహుమతులు:** పదివేల రూపాయల చొప్పున అయిదు బహుమతులు.

### నియమ నిబంధనలు

1. **2021 మార్చి 31 లోపు అందేలా రచనలు పంపాలి.**
   యూనికోడ్/ అను ఫాంట్‌లలో టైపు చేసిన ప్రతులను పంపించాలనుకున్న వాళ్లు **info@manchipustakam.in**కి పంపించాలి. రాతప్రతి పంపించినప్పుడు పోస్టల్ ఆలస్యానికి, చేరకపోవటానికి బాధ్యత మాదికాదు.
2. ఈ రచన తమ స్వతంత్ర రచన అని, దేనికీ అనుసరణ, అనువాదం కాదని, ప్రచురణ/ పరిశీలనార్థం ఎవరికీ పంపించి ఉండలేదనీ, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదనీ పేర్కొంటూ హామీపత్రాన్ని తప్పనిసరిగా జతపరిచి పంపించాలి.
3. రచన కనీసం 10వేల పదాలు ఉండాలి. రచన పిల్లలను ఆకట్టుకొని, వారిచేత చదివించేదిగా ఉండాలి. గ్రాఫిక్ నవలలు తక్కువ నిడివితో ఉండవచ్చు.
4. పోటీకి పంపించే ప్రతి మీద మీ పేరు ఎక్కడా ఉండకూడదు. కవరింగ్ లెటర్ మీద ఉంటే చాలు. పోటీకి వచ్చిన ప్రతులకు కోడ్ నంబరు ఇచ్చి ఎంపిక నిమిత్తం జడ్జీలకు అందజేస్తాం.
5. 2021 ఏప్రిల్ 30 నాటికి విజేతలను ప్రకటిస్తాం.
6. బహుమతికి ఎంపిక అయిన రచనలను తానా – మంచి పుస్తకం కలిసి ప్రచురిస్తాయి. రచయితకు 12 ముద్రిత ప్రతులను అందచేస్తాం. బహుమతికి ఎంపిక అయిన రచనల ప్రచురణకు కాపీరైటు తానాకి ఉంటుంది. రచనలకు తగిన బొమ్మలు వేయించి, ప్రచురణకు అవసరమైనట్లుగా సవరించి ప్రచురించే బాధ్యత, అధికారం ప్రచురణకర్తలకు ఉంటుంది. సచిత్ర నవలలు, కామిక్ స్ట్రిప్/గ్రాఫిక్ నవలలు బహుమతికి ఎంపికైన పక్షంలో బొమ్మలకుగాను అదనపు పారితోషికం ఉంటుంది.
7. పోటీపై మరిన్ని వివరాలకు **పి. భాగ్యలక్ష్మికి 94907 46614, వాసిరెడ్డి నవీన్ 98493 10560**కి ఫోన్ చెయ్యండి.
8. నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావు లేదు. వివాదాలన్నింటినీ మేరీల్యాండ్ న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.

### సూచనలు

1. ఈ పోటీలు ప్రధానంగా పిల్లల్లో పఠనాసక్తిని పెంపొందించడం కోసం కాబట్టి భాష సరళంగా, చదివించేదిగా ఉండాలి. ప్రబోధాత్మకంగా ఉండాల్సిన అవసరం లేదు.
2. రచనలు పిల్లల ఊహాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించేవిగా ఉండాలి.
3. సందర్భంలో తప్పనిసరి అయితే మినహాయించి ఇంగ్లీషు పదాలను ఉపయోగించకుండా ఉంటే మంచిది.

రచనలు పంపించవలసిన చిరునామా

**మంచి పుస్తకం, 12-13-439, వీధి నెం. 1, తార్నాక, సికింద్రాబాదు 500017.**

**Email: info@manchipustakam.in**

| | | | |
|---|---|---|---|
| **పి. భాగ్యలక్ష్మి** | **కన్నెగంటి చంద్ర** | **జంపాల చౌదరి** | **జయశేఖర్ తాళ్లూరి** |
| మంచి పుస్తకం | తానా ప్రచురణల కమిటీ ఛైర్మన్ | కార్యక్రమ నిర్వాహకులు | తానా అధ్యక్షులు |

# లాస్ట్ పెరేడ్






ఉదయం లేచినప్పుడు కల్నల్ ఫ్రాంక్లిన్ హూవార్డ్ తల పగిలిపోతున్నది. చిన్న చిన్న సమ్మెటలతో కొన్ని వేలమంది మనుషులు తలమీద బాదుతున్నట్టుగా అనిపించింది. తల నొప్పి... టెరిబుల్ హాంగోవర్...

అంతకుముందు రాత్రి ఆఫీసర్స్ క్లబ్‌లో బ్రిటిష్ ఆఫీసర్స్ అందరూ విపరీతంగా ఆల్కహాలిక్ డ్రింక్స్ తాగి వారి మనసుల్లో ఆవరిస్తున్న గుబులు, బెదురు, ఒంటరితనం, అసహాయత... ఇవన్నీ కలిసిన భావాలని మరిచిపోవడానికి కృషి చేశారు... సంయుక్తంగా... ఆ ప్రయత్నం నిరుపయోగం.. యూస్‌లెస్... But they could not help it!

మొదటిసారిగా ఆఫీసర్స్ క్లబ్‌లో నవ్వులు విని పించలేదు. జోక్స్ వేసే మూడ్‌లో ఎవరూలేరు. ఆ సాయంత్రం భరించరాని ఏకాంతపు సాయంత్రం. (Silent evening! Longest evening in their lives!!!)





* కె. సదాశివరావు

*ఆయన్ని రచయిత అందామా, చిత్రకారుడు అందామా, పరిశోధకుడు అందామా! ఏమనాలో తెలీదు. తెలుగు కథాసాహిత్యంలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న రచయిత కె. సదాశివరావు. తెలుగులో సైన్స్ ఫిక్షన్ కథలకి ఆయనే చిరునామా. అంతేనా, ఆంగ్లరాజ్య కథలు అంటూ ఆయన రాసిన కథాపరంపర బ్రిటిష్ ఇండియా స్వతంత్ర భారతదేశంగా అవతరిస్తున్న దశలో జరిగిన మానసిక, సామాజిక సంఘర్షణను చిత్రించడంలో కొత్తకోణాన్ని చూపించాయి. భారతదేశంలోని ప్రముఖ చిత్రకారుల స్నేహం వల్ల చిత్రకళను నేర్చుకొని ఆ రంగంలోనూ దాదాపు నిష్ణాతుడనిపించుకున్నారు. ప్రపంచ సాహిత్యాన్ని నిజంగానే ఔపోశన పట్టిన వేళ్ల మీద లెక్కించదగిన తెలుగు పాఠకుల్లో సదాశివరావు ఒకరు. సైన్స్ ఫిక్షన్ రచయితల జీవితచరిత్రలు రాశారు. దాదాపు పదిహేనేళ్లపాటు నోబెల్ సాహిత్యకారులను పరిచయం చేశారు. డిజిపిగా మచ్చలేని ఉద్యోగ జీవితం గడిపిన వ్యక్తి. డిసెంబర్ 7, 2020న మరణించిన ఆయనకు నివాళిగా ఈ కథ...*




స్వాతంత్ర్యం వచ్చిందన్న సంబరమేగాని దాని అర్థం చాలామందికి తెలియలేదు. ప్రపంచంలో భారత దేశపరంగా ఈ శతాబ్దంలో జరుగుతున్న అతి ముఖ్య మైన సంఘటన అనీ, అన్ని దేశాలూ ఈ పరిణామాన్ని జాగ్రత్తగా పరిశీలిస్తున్నాయనీ, చరిత్రకారులు విశ్లేషి స్తున్నారనీ... కొందరికి తెలుసు. కాని నిజానికి ఈ అతి ముఖ్యమైన సంఘటన వల్లనే దేశ విదేశాల ప్రజల్లో ఎవరికి ఏమీ జరుగబోతున్నది అన్నది ఎక్కువమందికి అంతుబట్టలేదు. అప్పటికది చెప్పడానికి వీలులేదు.

బేరర్స్ నిశ్శబ్దంగా ఆర్డర్స్ తీసుకుంటూ ప్రతీ రోజూలాగే అణకువతో ప్రవర్తిస్తున్నారు. ఇంగ్లీషు దొరలు ఇలా ఎందుకున్నారో వాళ్లకి తెలుసు. సర్వెంట్స్ అందరికి అప్పటికే తెలిసిపోయింది. తమ దేశానికి స్వాతంత్ర్యం రాబోతోందని... బ్రిటిష్ దొరలు... బ్రిటిష్ రాజు తమకు పాలకులుగా వుండబోరని... అంటే ఏమిటో వాళ్లకి ఏమాత్రం అవగాహన లేదు. దేశంలోని అందరు ప్రజల్లాగే వారూ సంతోషంగా వున్నారు.

బొంబాయిలోని బ్రిటిష్ ఆర్మీ ఆఫీసర్స్ క్లబ్‌లో ఇంగ్లీషు దొరలు తమాషాగా ప్రవర్తిస్తున్నారు. మామూలుగా జోవియల్‌గా వుండి బూతు జోకులు చెప్పి అందర్నీ నవ్వించే కెప్టెన్ మార్షల్ దొర విచారంగా ముభావంగా వున్నాడు. సీరియస్‌గా క్రికెట్ ఆట గురించి మాట్లాడే మేజర్ రేనాల్డ్స్ దొర బెల్లం కొట్టిన రాయిలా కూచుని తన ఎదురుగా వున్న విస్కీ గ్లాసు లోకి కన్నార్పకుండా చూస్తున్నాడు. అప్పటికే ఆరు పెగ్గులు లాగించి వున్నాడు. బేరర్స్‌కి అంతుబట్టలేదు. ఇంకో రెండు పెగ్గులు వేసి అక్కడే వాంతులు చేసుకుని పడిపోతాడో ఏమిటోనని వాళ్లు గాబరా పడుతున్నారు. ఇంకా ఇతర బ్రిటిష్ ఆఫీసర్లు వారి వారి అలవాట్లకి భిన్నంగా క్లబ్ వరండాలో కూర్చుని రక్త వర్ణంలో అస్తమిస్తున్న సూర్యుడి వంక నిస్సహాయంగా చూస్తూ వుండిపోయారు.

చీకట్లు కమ్మేక క్లబ్ లైట్స్ వేసిన కొద్ది నిమిషాల్లో వారిలో కొంచెం చైతన్యం వచ్చింది.

"రామ్‌సింగ్!"

"జీ సాబ్."

"విస్కీ అండ్ సోడా'."

"ఠీక్ హై సాబ్."

"దేఖో రామ్‌సింగ్!"

"రమ్ అండ్ వాటర్."

"అచ్ఛా సాబ్."

ఆర్డర్స్ ప్రకారం డ్రింక్స్ వచ్చాయి.

క్లబ్ బయట చీకట్లు కమ్ముకున్నాయి. ఆరోజు గోల్ఫ్ కోర్సు నిర్మానుష్యంగా వుంది. కాడీ బోయ్స్ వూరికే కూర్చుని కబుర్లు చెప్పుకున్నారు. టెన్నిస్ కోర్టులలో ఎవరూ ఆట ఆడలేదు. చీకటి పడగానే మార్కర్లు నెట్స్ తీసేసి లైట్లు ఆర్పేశారు.

లాన్స్ మీద కేన్ ఛెయిర్స్‌లో కొందరు దొరలు చెదురుమదురుగా కూర్చుని డ్రింక్స్ సిప్ చేస్తున్నారు మౌనంగా.

దొరసానులందరూ ఇళ్ల దగ్గరుండి సామాన్లు పాక్ చేసుకుంటున్నారు.

అంతా నిశ్శబ్దం!


ఆరోజు ఆగస్టు 14, 1947.

రేపు ఇండియాకి స్వాతంత్ర్యం రాబోతున్నది. నిజానికి అర్ధరాత్రి రాబోతోంది స్వాతంత్ర్యం.

అప్పటికే లార్డ్ మౌంట్ బాటన్, లేడి ఎడ్వినా మౌంట్ బాటన్ ఢిల్లీలో రంగం సిద్ధం చేశారు. మొదటి ప్రధాన మంత్రిగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆ రాత్రి అధికారం చేపట్టబోతున్నాడు. కోట్లాదిమంది భారతీయులు బ్రిటిష్ రాజ్యపాలన నుండి విముక్తులవుతారు. మహాత్మాగాంధీ, ఇతర దేశ నాయకులు శ్రమించి కలలు కన్న స్వాతంత్ర్యం రేపు నిజమౌతుంది. ఈ చారిత్రాత్మక సంఘటన వల్ల ఎన్నో కోట్లమంది జీవితాలు మారిపోతాయి.

ముఖ్యంగా ఇన్నాళ్లూ ఈ దేశాన్ని పరిపాలించిన ఆంగ్లేయుల పరిస్థితి తారుమారౌతుంది. ఒకనాటి పాలకులు! రేపటి నుండి అధికారం కోల్పోయి, సామాన్యపు విదేశీయులై ఓడిపోయిన వాళ్లలా తమ దేశానికి వెళ్లిపోతారు.

వెళ్లిపోవాలి! వెళ్లక తప్పదు!



కల్నల్ హోవార్డ్ చివరిరోజులు ఇలా వుంటా యని ఎన్నడూ వూహించలేదు. నిజంగా ఈరోజు వస్తుందని అతడు ఎన్నడూ కలగనలేదు. అతడు, ఇతర బ్రిటిష్ ఆఫీసర్లు క్లబ్‌లో స్వాతంత్ర్యంకోసం కృషి చేస్తున్న ఇండియన్ నాయకుల మీద జోక్స్ వేసి నవ్వు కునేవారు. ఆ నవ్వులో వెటకారం, వ్యంగ్యం, చులకన భావం కలిసి వుండేవి.

'నేకెడ్ ఫకీర్' మహాత్మాగాంధీ, ముద్దు పేరు.

వందేమాతరం పాటని పారడీ చేసి బూతు డ్రింకింగ్ సాంగ్‌లా పాడుకునేవారు.

కాని వారి కళ్లముందు జరుగుతున్న చరిత్ర వాళ్ల నమ్మకాల్ని తొలిచేస్తున్నది. వారి నిశ్చయాన్ని, నిబ్బరాన్ని సమూలంగా నాశనం చేస్తూ, ఇన్నాళ్లూ వారు పది లంగా కాపాడుకుంటున్న వారి అభిప్రాయాల్ని కాల రాస్తూ, నేకెడ్ ఫకీరే గెలిచాడు. ఆ భయంకర సత్యం వాళ్ల మనో విశ్వాసాన్ని దెబ్బతీసింది. గాంధీ తమని ఓడించాడు అన్నది తిరుగులేని నిజం !

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యానికి రాహు కాలం దాపురించింది.

బ్రిటిష్ రాజ్ అంతానికి ఇది నాంది!

తమకు స్వర్ణయుగం రోజులు అయిపోయాయి.

తమ జీవితకాలంలో మళ్లీ తిరిగిరావు.

ఆ రాత్రి వారికి చరమ రాత్రి!

కాళరాత్రి!

విపరీతంగా తాగిన ఆల్కహాల్‌తో నిద్రపట్టక ఒకవేళ నిద్రపడితే అర్థం పర్థం లేని పీడకలలతో వారు ఆ రాత్రి గడిపారు.

ఉదయాన్నే బేరర్ కాలూరామ్ మామూలుగా కల్నల్ హోవార్డ్‌ను లేపాడు. టేబుల్ మీద పొగలు కక్కుతున్న స్ట్రాంగ్ టీ వుంది.

దానిని చూడగానే ప్రాణాలు లేచి వచ్చాయి. కళ్లు మండుతున్నాయి. కణతలు అదురుతున్నాయి. పొట్ట సంగతి సరేసరి. పరిస్థితి చాలా భయంకరంగా వుంది.

కళ్లు తెరిచి బేరర్ వంకకి చూశాడు. బేరర్ ప్రవర్తనలో ఏమైనా మార్పు వుందేమోనని చూశాడు హోవార్డ్. వాడి కళ్లల్లో కాన్ఫిడెన్స్‌తో కూడిన చిరుమెరుపు కొట్టవచ్చినట్టుగా వుంది. బహుశా తాను వూహిస్తున్నా నేమోననుకున్నాడు హోవార్డ్.

ఇన్నాళ్లూ తనకి సర్వెంట్. ఈ రోజుతో ఆ బంధం తీరిపోతుంది.

"గుడ్ మార్నింగ్ సాహెబ్," అన్నాడు బేరర్ కాలూరామ్.

"మార్నింగ్ కాలూ."

బేరర్ పొగలు కక్కుతున్న టీ మగ్ నిండా పోసి చేతికి ఇచ్చాడు. తలలో నాలుగు బ్రాస్‌బాండ్ మేళాలు ఏకంగా మోగుతున్నట్టుగా వుంది. వేడి టీ తాగి మంచం మీదికి వాలిపోయాడు హోవార్డ్.

"ఓ లార్డ్!" అంటూ స్వల్పంగా మూలిగాడు.

వేడి టీ పొట్టలోనికి పోయాక తలలోని అదురు కాస్త తగ్గినట్టుగా వుంది.

కాలూరామ్ మరో అరమగ్ టీ పోశాడు.

లేచి అది కూడా పూర్తిచేశాడు హోవార్డ్,

కాలూరామ్ తనవంకే చూస్తూ నిలబడ్డాడు.

"క్యా బాత్ హై కాలూ?" అడిగాడు.

"ఈవేళ పెరేడ్ వుంది. సాబ్. అమ్మగారు గుర్తు చెయ్యమన్నారు."

"గ్రేట్ స్కాట్! నిజమే, ఇండియన్ ఆర్మీకి బ్రిటిష్ ఆర్మీ ఫార్మల్‌గా అధికారాన్ని హేండోవర్ చేయాలి. ఆ పెరేడ్ కమాండ్ చేసే బాధ్యతని తన నెత్తిమీద వేసినట్టు ఆర్మీ హెడ్ క్వార్టర్స్ నుండి ఓ ఆర్డర్ వచ్చింది.

ఈ హేంగోవర్ గొడవలో ఆ విషయాన్ని దాదాపు మరిచిపోయాడు కల్నల్ హోవార్డ్. ఇంకా నయం కొంపలు మునిగేవి. .

"ఫ్రాంక్? లేచాడా?" అని అరిచింది పాట్రిషియా క్రింద నుండి.

"యస్ డార్లింగ్," సమాధానమిచ్చాడు హోవార్డ్.

"ఆ పెరేడ్ పూర్తయినాక ఇంటికి త్వరగా వచ్చెయి డియర్. పేకింగ్‌లో నాకు సాయం కావాలి. నా నడుములు విరిగిపోతున్నాయి ఈ పనితో, వింటు న్నావా?" మళ్లీ అరిచింది.

"ఎస్.ఎస్. వింటున్నాను. అలాగే పాట్. లెట్ మీ

గెట్ రెడీ డియర్," మంచం మీద నుండి లేచాడు.

"కాలూ పెరేడ్ సెరెమోనియల్ యూనిఫారమ్ సిద్ధం చేయమని చెప్పు."

"అచ్ఛా సాబ్," కాలూరామ్ వెళ్లిపోయాడు.

బాత్‌రూమ్‌లోకి వెళ్లాడు. షేవింగ్ సెట్ అంతా సిద్ధంగా వుంది. స్నానానికి వేడి నీరు టబ్‌లో పొగలు కక్కుతూ రెడీగా వుంది.

షేవ్ చేసుకుంటుండగా ఆలోచనలు చుట్టు ముట్టాయి.

ఇండియన్ ఆర్మీకి బాధ్యత అప్పగించిన తర్వాత తెల్లవాళ్లంతా కలసి పేక్ చేసుకుని ఇంటికి వెళ్లిపోవాలి. తమ దేశానికి వెళ్లిపోవాలి.

ఏ ఇంటికి? ఏ దేశానికి? హోవార్డ్‌కి తెలియలేదు.

ఫ్రాంక్లిన్ హోవార్డ్ కుటుంబీకులు తరతరాలుగా ఇండియాలో మిలిటరీ ఆఫీసర్లుగా వున్నారు. తండ్రి, తాత, ముత్తాత అందరూ ఇండియాతో సంబంధం వున్నవారే. ఇక్కడే పుట్టి ఇంగ్లండ్‌లో చదువుకుని తిరిగి ఇండియా వెళ్లి అక్కడ పనిచేసి అక్కడే చనిపోయిన అతడి పూర్వీకుల, బంధువుల సమాధులు ఇండియాలో నలుమూలలా వున్నాయి. కలకత్తా, మద్రాసు, బొంబాయి, లక్నో, ఢిల్లీ, కాన్పూర్, మీరట్... ఇంకా ఎన్నో నగరాల్లో వున్నాయి. ఎక్కడెక్కడో వున్నాయి. అతడి బంధువులు, కజిన్స్, అంకుల్స్, ఆంట్స్.. అందరూ ఇండియాలో బతికినవారే. వారికి ఇంగ్లండ్‌తో వున్న సంబంధం చాలా తక్కువ. ఎప్పుడేనా హాలీడేకి ఇంగ్లండ్‌కి వెళ్లినప్పుడు వాళ్లు అక్కడ కొత్తగా ఫీలయేవారు. ఇంగ్లండ్‌లోని బంధువులకి వీళ్లు విచిత్రంగా, పల్లెటూరి బైతులలాగా, వారి మానర్స్ సభ్యతా ప్రపంచానికి దూరంగా, మొరటుగా వున్నట్టుగా అనిపించేవి.

'కోయీ హై?' అనే వాళ్ల కేకలు విచిత్రంగా వినిపించేవి. వీళ్లని 'కోయీ హైలు' అని పిలిచేవారు.

హిందీ, ఉర్దూ, తెలుగు, తమిళం, మరాఠీ, పర్షియన్ ముక్కలు కలిసిన వాళ్ల భాష, యాస సిసలైన ఇంగ్లీషువాళ్లకి అనాగరికంగా, కఠోరంగా, సంకరంగా తోచేది. ఉచ్ఛారణలో ఎన్నో లోపాలు వున్నట్టుగా అనిపించేవి. వీళ్ల భాషని 'చీ ఇంగ్లీష్' అనేవారు. 'ఇండియా మనుషులు' అని పిలిచేవారు వీళ్లని. ఇంగ్లండ్ వాతావరణంలో వీళ్లు ఇమడలేక సాధ్యమైనంత త్వరగా ఇండియా వచ్చేసేవారు.

ఇండియాలోని దుమ్మూ, ధూళీ, రోగాలు, దారిద్ర్యం, కలరా, స్మాల్ పాక్స్, టైఫాయిడ్, ఎండలు, చెమటలు, చావు... వీటన్నింటినీ వెతుక్కుంటూ తిరిగి వచ్చేసేవారు.

ఇండియా తప్ప వారికి వేరే దేశంలేదు. ఇది వారి దేశమే! ఈ దేశాన్ని ఏలటం వారి బాధ్యత. అది దైవ నిర్ణయం . దాన్ని మార్చటం ఎవరి తరం కాదు అన్నది వాళ్ల నమ్మకం.

ఓల్డ్ ఇండియా హాండ్స్... ఇండియా కుటుంబాలు ఎన్నో వున్నాయి.. కాటన్స్, నికాల్సన్, థాంప్సన్స్, హావెలాక్స్, బర్ట్స్, ఫ్రాన్స్, లారెన్స్, ఆన్సన్స్, బెవెన్స్, హామిల్టన్స్, థాకరే, రాబిన్సన్స్- వీళ్లందరూ ఇండియాని ప్రేమించి జీవితకాలంలో ఎక్కువ భాగాన్ని ఈ దేశానికే అంకితం చేశారు.


ఫ్రాంక్లిన్ హోవార్డ్ పాట్రీషియా కాటన్‌ని పెళ్లాడాడు. వాళ్ల పిల్లలు ఇద్దరూ ఇంగ్లండ్‌లో చదువుకుంటున్నారు. వాళ్ల ప్లాన్ ప్రకారం జేన్ ఐసియస్ ఆఫీసర్‌నో, మిలిటరీ ఆఫీసర్‌నో పెళ్లాడుతుందనీ, రాబర్ట్ ఆక్స్‌ఫర్డ్‌లో చదువు అయిపోగానే ఐసియస్‌లోకి ప్రవేశిస్తాడనీ, అంతా సవ్యంగా జరిగిపోతుందని అనుకుంటూ వచ్చారు.

కాని ఇప్పుడు ఏం జరుగుతోంది?

ప్లాన్స్ అన్నీ అస్తవ్యస్తంగా మారిపోతున్నాయి. ఏం జరుగుతున్నదో ఎవరికీ తెలియదు. గుడ్ లార్డ్! వాటిజ్ హా పెనింగ్ ?! ప్రశాంతమైన సరస్సులాంటి తమ జీవితాల్లో ఎవరో ఓ బండరాయి విసిరి అలలు రేపి అల్లకల్లోలం చేశారు.

తను మిలిటరీ నుంచి రిటైర్ అయ్యాక ముస్సోరీలోనో, సిమ్లాలోనో సెటిల్ అవుదామని నిర్ణయించుకున్నారు. పాట్రీషియా పోరుతున్నది ఇల్లు కొందామని. ఇంకా టైమ్ వుంది అని తానే దాటవేస్తూ వచ్చాడు ఇన్నాళ్లూ.

ఒకసారి ఇండియాలో పుట్టి పెరిగి ఇండియాలో పనిచేస్తే ఓ తరం గడిచేసరికి ఈ దేశం ఆ మనుషుల్ని మార్చేస్తుంది. తనలో కలిపేసుకుని వారిలో మార్పులు తెస్తుంది. వారి ప్రత్యేక గుణాలు, అలవాట్లూ అన్నింటినీ చెరిపేసి వారి ఆలోచనాసరళిని గుర్తు పట్టలేని విధంగా మార్చేస్తుంది. ఆ మార్పులవల్ల వాళ్లలో వస్తుతహా వున్న గుణాలు- భాషాపరంగా, అలవాట్లపరంగా... భోజనాలు, స్నానపానాలు... అన్నీ మారి పోతాయి. ఆ మార్పుల్ని వారు అసహ్యించుకుంటారు. కాని వాళ్లు చేయగలిగిందేమీ లేదు.




జియోగ్రఫీ, క్లైమేట్, నిర్దేశించే అనివార్యపు మార్పులివి.

ఈ వేడిలో వాళ్లు ట్విడ్ సూట్లు వేసుకోవడానికి వీల్లేదు. హెవీ టఫేటాలూ, వెల్వెట్ గౌన్లూ వేసుకుంటే చెమటతో ఉడికిపోతారు. మొదటగా వచ్చే మార్పులు వస్త్రధారణలో. ఎంత తక్కువ బట్టలు వేసుకుంటే అంత సుఖంగా వుంటుంది. కాటన్ షూ, ఖాకీ నిక్కర్లు, కాటన్ ఫ్రాలు... మద్రాస్ కాటన్ గౌనులు, మల్లి గటానీ సూప్... స్పైస్ కలిపిన ఇండియన్ భోజనాలు... పలావులు... వాళ్ల జీవితాల్ని మార్చేస్తాయి. ఇండియన్ పనిమనుషులు కాలుతీసి కాలు పెట్ట కుండా పనులు చేసిపెట్టి ఇంగ్లీషు దొరల్నీ, దొర సానుల్నీ తిండిపోతులుగా, సోమరిపోతులుగా తయారుచేస్తారు.

ఇంటినిండా డజన్లకొద్దీ సర్వెంట్స్.

ఇంగ్లండ్ వెళ్లిపోతే పాట్రీషియా తన బట్టలు తానే ఉతుక్కుని, వంట తనే చేసుకోవాలి. అంతా మళ్లీ నేర్చుకోవాలి. ఇన్నేళ్ల సోమరితనం వదిలించు కోవాలి. ఏ పనీ చేయకుండా బలిసిన శరీరాలు మళ్లీ కరిగి మామూలుగా అయిపోతాయి.

తన మిత్రులలోని కొందరి పరిస్థితి గురించి ఆలోచిస్తే హోవార్డ్‌కి జాలివేసింది.

ఇంగ్లండ్‌లో వాళ్లు పడబోయే బాధలు, ఇబ్బందులు వూహించడమే కష్టంగా తోచింది. పూర్ పీపుల్! ఇన్నాళ్లూ అనుభవించిన సుఖానికి వాళ్లు వడ్డీతో సహా తమ శ్రమతో, చెమటతో పే చేస్తారు.

ఈ దేశం, ఈ మనుషులు, ఈ వాతావరణం, ఈ సర్వెంట్స్, ఈ సుఖాలూ అన్నీ దూరమైపోతాయి.

ఈ దేశంలో ఇంగ్లీషువాళ్లు మూడువందల ఏళ్లుగా వున్నారు. దాదాపు రెండు వందల ఏళ్లు పరిపా లించారు.

ఇండియన్స్ వాళ్లని దేవుళ్లులాగా చూసు కున్నారు. వాళ్లకున్న వేలాది దేవతలతో పాటుగా పూజించి, విధేయత ప్రకటించి వారి పాలనలో ఆనందంగా గడిపారు. తెల్లదొరలంటే వారికి గౌరవం, వారి మాట మీద గురి, వారి తెలివితేటల మీదా, న్యాయదృష్టి మీదా ఎదురులేని నమ్మకం- అప్పటికీ, ఇప్పటికీ, ఎప్పటికీ!!

హోవార్డ్‌కి తెలుసు తాము చేసింది ఏమిటో. ఇండియన్స్‌ని అంతర్యుద్ధాలతో కొట్టుకు చావకుండా ఆపారు ఆంగ్లేయులు. వాళ్ల చరిత్ర ఏమిటో వారికి తెలిపారు. విద్య నేర్పారు. సమానత్వం అన్న మౌలిక

సామాజిక సూత్రానికి అర్థం చెప్పారు. ఒకనాడు మహోన్నతమైన సంస్కృతి కలిగి, వేలాది ఏళ్లుగా దాడులతో దెబ్బతిని డార్క్ ఏజెస్‌లోనికి దిగజారిన వారికి తమ పూర్వ వైభవాన్ని తెలియజేశారు.

అసమానతలతో నిండిన ఈ దేశానికి ఐక్యత నిచ్చి దేశానికి రూపాన్ని ఇచ్చారు. కొద్దిమంది సివిల్ సర్వెంట్స్... ఇతరులు.. తమ జీవితంలోని మంచి రోజులు ఈ దేశాన్ని మార్చడానికి, ప్రగతి దిశగా పయనించడానికి వుపయోగించారు.

బ్రిటిష్ వారు చేసిన సేవలకి ప్రతిఫలంగా తిరిగి ఈ దేశం వారికి ఏమి ఇచ్చింది? అన్నీనూ- సర్వం ఇచ్చింది. Everything.


సామాన్య ఆంగ్లేయుడు ఈ దేశంలో బ్రతికిన విధానం ఇంగ్లండ్‌లో నోబుల్స్... డ్యూక్స్.. డచెస్లు, ఎర్ల్... కౌంట్లు... లార్డ్లు... వంటివారికి మాత్రమే అందుబాటులో వుండేది. ఎందరో సేవకులు... ఇంగ్లీషువాళ్లు నడిచిన నేలను పూజించాలనే మనస్తత్వం వున్న అమాయకులు. చెప్పిన పనిని ఎదురుమాట చెప్పకుండా చేసే సర్వెంట్స్... ఇండియా మొత్తాన్ని ఆవరించిన భయంకర దరిద్రపు మహా సముద్రంలో మధ్య వుండే లగ్జరీ ద్వీపాల్లా ఇంగ్లీషు సమాజం బ్రతికింది. వారి భోగభాగ్యాలు వూహించరానివి. రోజులన్నీ హాలీడేస్! ప్రతిరోజూ పార్టీలు! ఆర్గీల్లాంటి రోజులు... తాగుడు... తిండి... మజా.... పార్టీలు.... బాల్‌లు... జింఖానాలు... షూటింగ్ పార్టీలు... పోలో గేమ్స్... పిగ్ స్టికింగ్.... బ్రిడ్జ్... టెన్నిస్.... గోల్ఫ్...

ఈజీ లైఫ్... లక్జరీ లైఫ్... డ్రీమీలైఫ్.

బాధ్యతలు తక్కువ... అంతులేని అధికారం... చేతినిండా డబ్బు... గడపడానికి ఎంతో కాలం... లీజర్...

ఇండియాలోని బీదరికం వీరికి పట్టలేదు. డ్రాయింగ్ రూమ్స్‌లో, కాక్‌టైల్ పార్టీలలో, క్లబ్స్, పిక్నిక్‌లో బీదరికాన్ని గురించి మాట్లాడడం భయంకరమైన తప్పు... క్షమించరాని నేరం... Faux pas... ఎవరైనా నేటివ్స్ మీద జాలి చూపిస్తే వెంటనే స్టాంప్ పడిపోతుంది. నిగ్గర్ లవర్. బ్లీడింగ్ హార్ట్! అలాంటివారిని సోషల్ గ్రూపు నుంచి అంటరానివారిగా వెలివేయడం జరిగేది.

ఇండియన్స్ సమస్యలు పై పెన చూసి వాటికి సొల్యూషన్స్ వెదకడం మామూలు... ఎవరైనా అతిగా పోతే వెంటనే సీనియర్స్ వారికి బుద్ధి చెప్పి సరైన దారిలో పెట్టేవారు.. అయినప్పటికీ కొందరు తాము నమ్మిన మార్గాల్లో పయనించి తాము వూహించని విధంగా సిన్సియర్‌గా సమస్యలకి పరిష్కారం కనుగొన డానికి కృషి చేసేవారు. చరిత్ర మార్చేవారు. కాటన్... నికల్సన్... లారెన్స్... థామస్ మన్రో.... ఇంకా ఎందరో.




ఒకటే సలహా. నువ్వు బ్యూరోక్రాట్‌గా సమస్యల్ని పరిష్కరిస్తావా? లేక సంస్కర్తలాగా ప్రవర్తిస్తున్నావా? అన్నది ముఖ్యమైన ప్రశ్న. సంస్కర్తవి కావాలంటే ఉద్యోగం నుంచి రిజైన్ చేసి ఏ బడిపంతులో లేక వీచర్‌వో అయి సేవ చేయాలన్నది సమాజపు నమ్మకం. బ్రిటిష్ సమాజం ఈ

విషయంలో నిర్దాక్షిణ్యంగా వుండేది.

స్నానం చేసి వచ్చేసరికి బెడ్‌మీద పెట్టివున్న సెరెమోనియల్ యూనిఫారమ్, టోపీ, మెడల్స్, స్వోర్డ్, మెరిసేలా పాలిష్ చేసిన బూట్లు అన్నీ సిద్ధంగా వున్నాయి.

డ్రెస్సింగ్ గౌన్లోనే బ్రేక్‌ఫాస్ట్ ముగించి డ్రెస్ చేసుకుంటూ ఓ పాటని విజిల్ చేశాడు కల్నల్ ఫ్రాంక్లిన్ హోవార్డ్. అది వందేమాతరం గీతానికి బూతు పేరడీ. దానిని క్లబ్‌లో నవ్వించడానికి పాడుతుండేవారు. విజిల్ వేస్తూ ఆలోచిస్తున్నాడు.

ఈ రోజు ఉదయం ఎనిమిదిన్నర గంటలకి ఇండియన్ ఆర్మీ యూనిట్స్ బ్రిటిష్ వారి నుంచి మిలిటరీ పెత్తనాన్ని అధికారికంగా స్వీకరించబోతోంది. తర్వాత? ఏముంది?

Kick the English in the arse and send them back to England, where they belong.

Back home to England. Old Boy.

హోవార్డ్ నిట్టూర్చాడు.

ఎనిమిది గంటలకి మేజర్ బేట్స్ వచ్చి సెల్యూట్ చేసి అన్నాడు-

"గుడ్ మార్నింగ్ సర్. అంతా సిద్ధం."

"వెరీ వెల్ మేజర్ బేట్స్."

బేట్స్ కళ్లు వాచి వుండడాన్ని గమనించాడు హోవార్డ్. రాత్రి నిద్రపోయినట్టుగా లేదు. కళ్లు జ్యోతుల్లాగా ఎర్రగా వున్నాయి. కనురెప్పలు వాచి వున్నాయి.

Did he cry? Poor chap.

బయట జీప్ రెడీగా వుంది. ఆ సోమర్సెట్ లైట్ ఇన్ ఫాంటీ బెటాలియన్ యూనిఫామ్స్‌లో స్మార్ట్ గా, సిద్ధంగా వుంది. కాని అందరు బ్రిటిష్ జవాన్స్ మొహాల్లో చెప్పలేని నైరాశ్యం.

ఈ పెరేడ్ ఎరేంజ్ చేసింది బొంబాయిలోని గేట్ వే ఆఫ్ ఇండియా దగ్గర.

పెరేడ్ మొదలైంది.

బ్రిటిష్‌వారికి ఇండియాలో ఇది లాస్ట్ పెరేడ్.

ఫేర్‌వెల్ పెరేడ్!

ఇండియన్ సిపాయిలు, బ్రిటిష్ సోల్జర్స్ కలిసి ఎన్నో యుద్ధాల్లో పాల్గొన్నారు. వారి రక్తం ఫ్రాంటియర్ యుద్ధాల్లో చిందింది. గూర్ఖాలూ, సిక్కులూ, మదరాసీలూ, బెంగాలీలూ... అందరూ కలసి కవాతు చేసేవారు.

వారు పాల్గొన్న యుద్ధాలు కొన్ని ధర్మయుద్ధాలు. కొన్ని అధర్మ యుద్ధాలు.

కాని సుశిక్షితుడైన సైనికుడికి యుద్ధానికి కారణాలు అవసరంలేదు. పై అధికారుల ఆజ్ఞ ప్రకారం నడుచుకోవడం అతడి విధి. ఆ డిసిప్లిన్ లేనిదే ఏ సైన్యమూ మనలేదు.

ధర్మాధర్మ సూక్ష్మాల్ని నిర్ణయించేది కాలం, చరిత్ర. ఆనాటి పెరేడ్‌ని ఆర్మీలోని శిఖ్ రెజిమెంట్‌కి చెందిన లెఫ్టనెంట్ కల్నల్ ప్రీతిపాల్ సింగ్ కమాండ్ చేశాడు.

బ్రిటిష్‌వారి సోమర్సెట్ లెట్ ఇన్‌ఫాంట్రీ బెటాలియన్ జవానులు వాళ్లటోపీల మీద 'జలాలాబాద్' అని రాసి వున్న ఎంబ్లెమ్‌ని ధరించి వున్నారు. ఆ మాట వెనక చరిత్ర వుంది. బ్రిటిష్‌వారు హిందూదేశపు నేల మీద చేసిన అతి అన్యాయపు యుద్ధానికి అది చిహ్నం. ఆ యుద్ధంలో బ్రిటిష్‌వారు చావు దెబ్బతిని వున్నారు.

పెరేడ్‌లో పాల్గొన్న ఇంగ్లీష్ బెటాలియన్‌కి ఇండియన్ ఆర్మీ ఓ జ్ఞాపికను బహూకరించింది.

అది గేట్ వే ఆఫ్ ఇండియా మోడల్.

దాని మీద వున్న మాటలు.

బ్రిటిష్ ఇండియా సిపాయిల సహచర్యానికి చిహ్నంగా,

తేదీ 1754-1947

ప్రథమంగా 1754వ సంవత్సరంలో ఇంగ్లీష్ ఆర్మీ ఈ గడ్డ మీద కాలు పెట్టింది. ఆ బెటాలియన్?

డొర్సెట్ షెర్ రెజిమెంట్ తాలూకు ఫస్ట్ బెటాలియన్.

తరువాత పెరేడ్ మొదలైంది.

స్మార్ట్‌గా టర్న్ అవుట్ అయిన ఇండియన్ మిలిటరీ బెటాలియన్లు వరసలో మార్చ్ చేశాయి.

ఇండియన్ గ్రెనేడియర్స్.

మరాఠా లైట్ ఇన్ ఫాంట్రీ సెకండ్ రాయల్

బెటాలియన్.

సిఖ్ రెజిమెంట్.

అయిదవ రాయల్ గూర్కా రైఫిల్స్

వీరందరూ రాయల్ సెల్యూట్‌లో ఆయుధాలు ప్రెజెంట్ చేశారు.

ఇండియన్ బాండ్స్ అన్నీ కలిసి 'గాడ్ సేవ్ ది కింగ్' వాయించాయి.

దీనికి సమాధానంగా-

సోమర్సెట్ లైట్ ఇన్ ఫాంట్రి రాయల్ సెల్యూట్‌లో ఆయుధాలు ప్రెజెంట్ చేసినప్పుడు ఇంగ్లీషు బాండ్ వందేమాతరం వాయించింది.

అది మరువరాని క్షణం.

ఇంగ్లీషు వారి కళ్లలో నీళ్లు చిమ్మాయి.

రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యపు అస్తమయం ఆక్షణంలో జరిగినట్టుగా వారికి అనిపించి వారి గుండెల్లో గూడు కట్టుకున్న వ్యధ అంతా ఒక్క సారిగా పెల్లుబికి వారికి అనిర్వచనీయమైన మనోవేదన కలిగించింది.

వందేమాతరం!

ఒకనాడు వారు నిషేధించిన పాట!

వెటకారంగా పారడీ చేసి నవ్విన కామెడీ సాంగ్!!

ఏదో ఒకనాడు అది భారతదేశపు జాతీయగీతమౌతుందని ఆంగ్లేయులెవరూ తమ కలల్లో కూడా వూహించలేదు.

కొన్నేళ్లనాడు ఆ పాట స్వాతంత్ర్య సమర యోధులకి పథగీతమౌతుందని, ఆ గీతంలో పొందుపరచిన భావం జాతీయభావాలలో భాగమైపోతుందనీ, కోట్లాది భారతీయులు ఎన్నో సంవత్సరాలు ప్రతిరోజూ గర్వంగా గళమెత్తి ఆ పాటను పాడుకుంటారనీ పాలకులకీ తెలియలేదు.

పాలకులకి, పాలితులకి వున్న ఘర్షణలో ఇలాంటివి జరగడం మామూలే.

అన్ని రెజిమెంట్లు, అన్ని రంగుల యూనిఫారమ్స్‌లో వున్న జవానులు, ఆఫీసర్లు గేట్ వే ఆఫ్ ఇండియా క్రింద నుంచి మార్చ్ చేస్తుండగా సుహృద్భావానికి, స్నేహానికి, సమశీలతకి ప్రతీక అయిన సెంటిమెంటల్ సాంగ్ 'ఆల్డ్ లాంగ్ సైన్' వాయించారు. అన్ని బాండ్స్ ఏకంగా కలిసి

Should Auld Acquaintance forgotten

And never brought to mind ?

రెండు దేశాల మిలిటరీలు కలిసి మార్చ్ చేశాయి. ఒకే బీట్‌కి అడుగులు వేస్తూ, ఒకే పాటకి స్పందిస్తూ -

అప్పుడు నిజంగా అంతా అయిపోయింది.

ఎండ్ ఆఫ్ బ్రిటిష్ ఎంపైర్ ఇన్ ఇండియా!

కల్నల్ ఫ్రాంక్లిన్ హోవార్డ్ నీలికళ్ల నిండా నీళ్లు నిలిచాయి.

పెరేడ్‌లో ఏడవటం అబ్సర్డ్.

Pull yourself together, Old Boy.

పూర్ హోవార్డ్! మార్పులు తెచ్చే సమయంలో చరిత్ర శక్తులు నిర్దాక్షిణ్యంగా ప్రవర్తిస్తాయి. అదే సమయంలో రక్తపాతం జరుగుతున్నది. సోదరులు ఒకరినొకరు కోసుకుంటూ మారణహోమంలో ఉత్తర భారతాన్ని రక్తపు వరదతో తడుపుతున్నారు.

స్వాతంత్ర్యానికి రథసారధి అయిన మహాత్మా గాంధీ ఆ సమయంలో ఢిల్లీలోలేరు. కలకత్తాలో వుండి నవఖాలీ దురంతాలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు.

చీలుతున్న దేశంమీద రక్తపుచారికలు పడుతున్నాయి. లక్షలాది ప్రజలు ఇళ్లూ వాకిళ్లూ వదిలేసి కట్టుగుడ్డలతో తెలియని ప్రాంతాలకి వలస పోతున్నారు. కాందిశీకులుగా... అనాథలుగా... బిచ్చగాళ్లుగా...

మత మౌఢ్యపు భయంకర శక్తులు వికృత నృత్యాన్ని ప్రదర్శిస్తున్నాయి. కోరలు విప్పి బాహాటంగా తమ రూపాల్ని చూపిస్తూ నరమేధపు జ్వాలల్లో నిండు ప్రాణాల్ని పొట్టన పెట్టుకుంటూ తమ పనులు చేసుకుపోతున్నాయి.

దీనికి కారణం బ్రిటిష్ వారి పాలసీ 'విభజించి పాలించు.' చారిత్రక వారసత్వాల్లో లభించినవి ఇంకా ఎన్నో కారణాలు కూడా వున్నాయి. అవి అంత సుల

భంగా అర్థంకావు. అయినా అవి ఒంటరి మనుషుల సమస్యల్ని తీర్చలేవు.

తల ఎత్తి సూర్యుడి వంక చూస్తూ స్మార్ట్‌గా స్టెప్స్ వేస్తున్నాడు కల్నల్ ఫ్రాంక్లిన్ హోవార్డ్. అతడి కళ్లలోని నీరు ఇగిరిపోతోంది.

అతడి మనసులో పాట్రీషియా.

ఇంటిలో సామాన్లని పేక్ చేస్తోంది అను కున్నాడు.

బళ్లకొద్దీ సామాన్లు.

ఏవి వదిలి వెయ్యాలో, ఏవి వెంట తీసుకు పోవాలో నిర్ణయించడానికి సమయం చాలదు.

క్విక్ డెసిషన్స్!

ఓ గాడ్!

సమస్యల వలయంలో ఇరుక్కున్న హోవార్డ్ మైండ్ ఎక్కడో వుంది.

కాని అతడి కాళ్లు లయతప్పకుండా మార్చ్ చేస్తున్నాయి.

ఒన్... టు

ఒన్... టు

చరిత్ర మారుతోంది.

పెరేడ్ పూర్తయాక అలసటతో ఇంటికి చేరాడు హోవార్డ్. ఎండలో కాలిపోయిన చర్మం మండుతోంది. చెమటతో యూనిఫారమ్ తడిసిపోయింది.

డ్రాయింగ్ రూమ్‌లోకి కాలుపెట్టగానే చూశాడు. పాట్రేషియా చేతుల్లో ముఖాన్ని కప్పుకుని సైలెంట్‌గా ఏడుస్తోంది. ఆమె వేసుకున్న ఫ్రాక్ దుమ్ముతో డర్టీగా వుంది.

దుఃఖంతో ఆమె భుజాలు ఎగురుతున్నాయి.

పూర్ పాట్!

సామాన్లు సర్దుకోలేక అలిసిపోయి ఏడుస్తోంది అనుకున్నాడు. అనురాగంతో అతడి గుండె నిండి పోయింది.

తన బూట్ల అలికిడికి మెల్లగా తలెత్తింది. ఆమె కళ్లు వాచి వున్నాయి. ధారాపాతంగా కారిన కన్నీళ్లతో ఫ్రాక్ ముందు భాగం తడిసిపోయి వుంది. చెమటతో ముంగురులు ఫాలభాగానికి అతక్కుపోయి వున్నాయి.

"డార్లింగ్ పాట్? ఎందుకు ఏడుస్తున్నావు?"

అప్పుడు సుడిగాలిలా లేచింది పాట్రీషియా హోవార్డ్, శివమెత్తినట్టుగా వూగిపోయింది.

"ఫ్రాంక్ నేను ఇక్కడి నుంచి ఇంగ్లండ్‌కి రాను. ఎందుకు రావాలి? ఈ బంధాల్ని తెంచుకుని, ఈ గందరగోళంలో అర్థాంతరంగా కాందిశీకులుగా మనం ఎందుకు వెళ్లాలి? అలా పంపించడానికి ఎవరికి హక్కు వుంది? ఆ హక్కు ఎవరు ఇచ్చారు. నీకు తెలుసా ఫ్రాంక్? మా అమ్మమ్మ, అమ్మ, నేను, నా కూతురు అందరం ఇక్కడే పుట్టాం. ఇక్కడి నుంచి పొమ్మనడానికి ఎవరిచ్చారు అధికారం? ఈ దేశంలో ఇన్ని తరాలుగా పుట్టి పెరిగిన మనకు ఏమీ హక్కులు లేవా? ఈ క్షణంలో అన్నీ అంతరించిపోయాయా? ఫ్రాంక్!

"ఫ్రాంక్! నేను ఇండియా వదిలి వెళ్లలేను. నేను ఇంగ్లండ్‌లో వుండలేను. నాకక్కడ ఎవరూ తెలియరు. నేనక్కడ ఎవర్ని? ఏమీకాను."

భోరున ఏడుస్తూ ఫ్రాంక్ హోవార్డ్ గుండెల మీద పడింది పాట్రీషియా.

వాళ్ల చుట్టూ అస్తవ్యస్తంగా సామాన్లు గది నిండా పడివున్నాయి. కుర్చీలు, టేబుల్స్, పెట్టెలు, రకరకాల బట్టలు, చెప్పులూ, బూట్లు, రైడింగ్ షూస్, డాన్సింగ్ షూస్, ప్లేట్లు, స్పూనులు, టిన్డ్ ఫుడ్, విరిగిపోయిన టాయ్స్, గన్స్, పిస్టల్స్, బీరు సీసాలు, ఏమిటేమిటో వస్తువులు... వాళ్ల జీవితానికి సంబంధించినవి... వాళ్లు వాడినవి. వాళ్ల పిల్లలు పెరుగుతూ ఆడుకుని పారేసినవి... పుస్తకాలు... మ్యాగజైన్స్... లండన్ స్టోర్స్ కేటలాగులు... ఏమిటేమిటో వున్నాయి. పేకేజింగ్ కేసెస్... సూట్‌కేసెస్... ట్రంక్‌పెట్టెలు, డీల్ వుడ్ బాక్సెస్... అల్లకల్లోలంగా వున్న ఉత్తర భారతంలా... చెల్లాచెదురు అయి ముక్కలు కాబోతున్న బ్రిటిష్ సామ్రాజ్యంలా...

అందులో వారిద్దరూ అసహాయంగా నిలబడి వున్నారు.

*ఆంధ్రజ్యోతి వారపత్రిక, 21.10.1988*

# తానా నవలల పోటీ - 2021

## ఉత్తమ నవలకు 2 లక్షల రూపాయల బహుమతి

ఉత్తర అమెరికా తెలుగు సంఘం – తానా (TANA) ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే నవలల పోటీని ఈ సంవత్సరం కూడా రెండు లక్షల రూపాయల బహుమతితో కొనసాగించాలని తానా కార్యవర్గం నిర్ణయించింది. 1997 నుంచి మధ్యలో కొంతకాలం విరామంతో తానా నవలల పోటీ నిర్వహిస్తోంది. 2017లో తానా నిర్వహించిన నవలల పోటీలో బహుమతికి ఎంపికైన **శప్తభూమి, నీల, ఒంటరి,** 2019 పోటీలో బహుమతి మొత్తం రెండు లక్షలు గెలుచుకొన్న **కొండపొలం** నవలలు సాహిత్యలోకంలో ఒక కదలికను తీసుకొచ్చాయి. తెలుగు నవలారంగంలో కొంతకాలంగా కనబడుతున్న స్తబ్దతకు ఈ పోటీల వల్ల కొంత సడలింపు వచ్చింది. ఈ వాతావరణానికి కొనసాగింపుగా తెలుగు సాహిత్యంలోనూ, ప్రపంచ సాహిత్యంలోనూ కలకాలం నిలబడే నవలలను వెలికి తీసుకురావాలనే తానా ప్రయత్నానికి స్పందించి ఈ పోటీలో పాల్గొనవలసిందిగా తెలుగు రచయితలందరికీ విజ్ఞప్తి చేస్తున్నాము.

### నిబంధనలు

- నవలలు తెలుగు జీవితాన్ని ప్రతిబింబించాలి.
- ప్రపంచంలోని ఎక్కడివారయినా ఈ పోటీకి నవలలు పంపించవచ్చు.
- నవలకు పేజీల పరిమితి లేదు.
- బహుమతికి ఎంపిక కాని నవలలను తిప్పిపంపడం సాధ్యంకాదు. కాబట్టి జిరాక్స్ కాపీలు కూడా పంపవచ్చు.
- నవలలు తమ స్వంతమని, అనువాదాలు, అనుసరణలు కావని, ఇంతకుముందు ఎక్కడా ప్రచురితం కాలేదని, ఎక్కడికీ ప్రచురణకు పంపలేదని, తానా పోటీ ఫలితాలు వచ్చేవరకూ ఏ ప్రచురణకు, పోటీకి పంపబోమని పేర్కొంటూ హామీపత్రాన్ని జతచేయాలి.
- నవలలు తప్పనిసరిగా స్పష్టమైన చేతివ్రాతతో కాని, డిటిపి చేసికాని పంపాలి.
- డిటిపి చేసిన నవలలను **2021tananovel@gmail.com**కు పంపవచ్చు.
- నవలల పై రచయిత పేరు, చిరునామా ఉండకూడదు. అవన్నీ కవరింగ్ లెటర్ పై ఉండాలి.
- నిర్వాహకుల నిర్ణయాలపై ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలకు తావులేదు. వివాదాలన్నింటినీ అమెరికాలోని మేరీలాండ్ రాష్ట్ర న్యాయపరిధిలో పరిష్కరించుకోవాలి.
- **బహుమతి పొందిన నవల ఉన్నత ప్రమాణాలను అందుకునేటట్లుగా ఉండాలన్నది తానా ఆకాంక్ష. ఆ ప్రమాణాలను అందుకునే నవలలు పోటీకి రాని పక్షంలో బహుమతి ఇవ్వకపోవడం కానీ లేదా పూర్తి బహుమతి తగ్గించడం కానీ, ఒకటి కంటే ఎక్కువ నవలల మధ్య పంచడం కానీ తానా నిర్ణయం ప్రకారం జరుగుతుంది.**
- **బహుమతికి ఎంపికైన నవల మొదటి రెండు ముద్రణలను, ఇతర పారితోషికం ఏమీ లేకుండా ప్రచురించే హక్కు తానాకు ఉంటుంది.**
- **2019లో బహుమతి పొందినవారు ఈ పోటీలో పాల్గొనరాదు.**

---

**రచనలు అందవలసిన ఆఖరు తేది: 15 ఏప్రిల్ 2021**

---


రచనలు పంపవలసిన చిరునామా

**అక్షర క్రియేటర్స్, ఎజి-2,**
**'ఏ' బ్లాక్, మాతృశ్రీ అపార్ట్‌మెంట్స్,**
**హైదర్‌గూడ, హైదరాబాద్-500029.**

ఇతర వివరాలకు సంప్రదించండి

**ఫోన్స్: 98493 10560**
**040-2970 1939**
**Email: 2021tananovel@gmail.com**

**జయశేఖర్ తాళ్లూరి**
తానా అధ్యక్షులు

**జంపాల చౌదరి**
కార్యక్రమ నిర్వాహకులు

**చంద్ర కన్నెగంటి**
తానా ప్రచురణల కమిటీ అధ్యక్షులు

# Enjoy Araku Boomi Instant Coffee

- **Arabica Beans from Araku Valley**
- **Award Winning Beans**
- **Quality Highly Ranked by Specialty Coffee Association**
- **No Chicory. 100% Pure Coffee**
- **Tastes like Filter Coffee**

**Available at your local Indian stores.**

araku boomi instant coffee





పుస్తక సమీక్ష

బండ్ల మాధవరావు




# 30 ఏళ్ల కథ జైత్రయాత్ర

30 ఏళ్లు.

సాహిత్య చరిత్రలో తప్పనిసరిగా ఒక స్పష్టమైన కాలంగా గుర్తించాల్సిన విషయం.


కథాసాహితి ప్రారంభమై 30 ఏళ్లు అవుతోంది. 1990 నుంచి నిరంతరాయంగా నిరాఘాటంగా కొనసాగుతోంది. ఇది నా సాహిత్య జీవితమంతకాలం. 1990 డిసెంబర్‌లో నా మొట్టమొదటి కవిత ఆంధ్ర పత్రికలో ప్రచురితమైంది. ఆ సంవత్సరంలో వచ్చిన మంచి కథల్ని ఏరి కథాసాహితి రథసారథులు పాపినేని శివశంకర్, వాసిరెడ్డి నవీన్ *కథ 90* పేరుతో కథా సంకలనాలకు జన్మనిచ్చారు. ఈ 30 సంచికల ఆవిష్కరణ సందర్భాలలో కొన్నింటిలో నేనూ పాలు పంచుకున్నాను. *కథ 97, కథ 98, కథ 2004, కథ 2009, రెండు దశాబ్దాలు కథ 1990-2009, కథ 2014, కథ 2019* కథాపండుగలలో నేను ఉత్సాహంగా పాల్గొన్నాను. కథ 98, 2004 2012 ఆవిష్కరణలు విజయవాడ సాహితీమిత్రులు ఆధ్వర్యంలో విజయవాడలో పెద్ద ఉత్సవంలాగా నిర్వహించాము. 2014 ఆవిష్కరణ సభ తెనాలిలో పెద్ద ఎత్తున సాహిత్యాభిమానులు, కళాశాల విద్యార్థుల మధ్య ప్రజ్వలిత ఆధ్వర్యంలో జరిగింది. ఆవిష్కరణ రోజే కథ కాపీలు దాదాపు 500కు పైగా అమ్ముడయ్యాయి. ఇవన్నీ తలచుకుంటే మనసు ఉద్వేగభరితం అవుతుంది. ఆ కారణంతోనే మన్నం సింధు మాధురి 2006 నుంచి ఇటీవలి వరకు కథ ఆవిష్కరణల ప్రయాణాన్ని తన జ్ఞాపకాల నుంచి అద్భుతంగా ప్రకటించారు. తెలుగు నాట రచయితలు, సాహితీమిత్రులు, అభిమానులు మొదలైనవారికి ఎందరికో ఈ కథాయాత్రలో గొప్ప అనుభూతి, జ్ఞాపకాలు ఉండి ఉంటాయి. ఎంతో మంది అభిమానులు కథ పుస్తకం ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూస్తూ ఈసారి ఎవరెవరి కథలు వస్తాయో అనే జిజ్ఞాసతో అందులో తాము అనుకున్న కథలకు చోటు ఉంటుందో లేదో అన్న ఆసక్తితో ఎదురుచూస్తూ ఉంటారు. నేనైతే అలా ఎదురుచూడటంతోపాటు ప్రతి ఏడాది కథ సంకలనం వెలువడిన తర్వాత కొన్ని కాపీలు కొనడం, వాటిని మా పాఠశాలలో జరిగే పోటీలలో విద్యార్థులకు బహుమతులుగా ఇవ్వడం చేస్తూ ఉంటాను. ఇరవై ఏళ్ల క్రితం ఈ బహుమతులు పొందిన విద్యార్థులు ఇప్పటికీ ఆ పుస్తకాల్ని భద్రంగా ఉంచుకోవడమే కాకుండా ఎప్పుడైనా కలిసినపుడు ఫలానా సంవత్సరంలో నాకు మీరు ఫలానా కథ పుస్తకం ఇచ్చారని అది పదిలంగా ఇప్పటికీ దాచుకున్నానని చెప్పటం కద్దు.


ఇక ఈ కథల ఎంపిక విషయానికి వస్తే ఆ సంపాదక మహాశయుల ఇద్దరి మధ్య అభిప్రాయ భేదాలు, ఎడతెగని చర్చలు, ఇవన్నీ ఒక ఎత్తయితే కథా సంకలనం వెలువడిన తర్వాత ఫలానా కథ ఎందుకు లేదని, ఫలానా కథ అంత గొప్ప కథ ఏం కాదు అయినా ఎందుకు వేశారనే విమర్శల దండయాత్రలు.

సమాజం విడిపోయిన దారుల్లో సాహిత్యకారులు కూడా విడిపోయి ఉంటారు కాబట్టి అన్నింటికీ ప్రాతినిధ్యం ఎందుకు లేదని దాడులు... వీటన్నింటినీ సమాధానపరుస్తూ ఈ కథలు మాత్రమే గొప్ప కథలు అని మేము అనడం లేదని, తమదైన కొన్ని సూత్రాలకు అనుగుణంగా ఈ కథల ఎంపిక జరిగిందని, కథ మాత్రమే ప్రాతిపదికగా ఈ కథల సంచికలు వెలువడుతున్నాయని సంపాదకులు ఎప్పటికప్పుడు ఎరుక పరుస్తూ ఉంటారు. అంతేకాదు ఇంకెవరైనా ఇటువంటి పనిచేస్తే సంతోషిస్తామని, తాము వదిలేసిన లేదా తమ దృష్టికి రాని మరికొన్ని కథలు ఆయా సంపుటాల్లో వస్తే ఇంకా బాగుంటుందని అంటారు. అయితే గత 30 ఏళ్ల కాలంలో తెలుగు విశ్వవిద్యాలయం వారి తెలుగు కథ సంచికలు, తిరుపతి నుంచి కథవార్షిక సంచికలు, కథావేదిక,తెలుగు కథానిక, ప్రాతినిధ్య, తెలంగాణ కథలు మొదలైన పేర్లతో అనేక కథావార్షిక సంచికలను ఆయా సంస్థలు వెలువరించాయి, వెలువరిస్తున్నాయి. అయితే ఈ క్రమంలో తెలుగు కథను అందలం ఎక్కించి ఊరేగించడంలో మొదట నిలిచింది కథాసాహితి సంస్థ.

*కథ 2019* 30 ఏళ్ల పండుగ ఉత్సాహభరితమైన వాతావరణంలో విజయవాడలో నిర్వహించాలని దానికి తగిన ఏర్పాట్లు చేయాలని నవీన్ చెప్పినప్పుడు చాలా సంతోషం వేసింది. అయితే కరోనా కాలం కలిసి రానివ్వలేదు. చివరికి డిసెంబర్ 20వ తేదీ ఆదివారం నాడు సభావేదిక, అంతర్జాల జూమ్ వేదికల ద్వారా *కథ 2019* ఆవిష్కృతమైంది. ఈ 30 ఏళ్లలో ప్రచురితమైన 186మంది కథకుల 413 కథల్ని పరిశీలిస్తే తెలుగు సమాజపు చారిత్రక పరిణామక్రమం కళ్లకు కట్టినట్లుగా మన ముందు ప్రత్యక్షం అవుతుంది. పత్రికలు, అప్పుడప్పుడు టీవీలు మాత్రమే ఉన్న కాలం నుండి అన్నీ చేతిలోనే ఇమిడిపోయే సెల్‌ఫోన్‌లోకి వచ్చేసిన కాలం వరకూ, వర్గ దృక్పథం కాలం నుండి అస్తిత్వ పోరాటాల కాలం వరకూ, ఉమ్మడి కుటుంబ వ్యవస్థ కాలం నుండి చిన్న కుటుంబం, అక్కడి నుండి ఏకవ్యక్తి కుటుంబం వరకు, రైతు జీవనం నుండి కార్పొరేట్ వ్యవస్థ వికృతరూపం వరకూ అనేక విషయాలలో తెలుగు సమాజం పొందిన అనేక మార్పులు ఈ కథల ద్వారా మనం అర్థం చేసుకోవచ్చు. వ్యవస్థలోని మూల సమస్యలలో కనబడని మార్పు, పై పై అంశాలలోనూ లేదా రూపం మార్చుకున్న సమస్యలలోను కనిపిస్తుంది. ఉదాహరణకు రైతు సమస్యను పరిశీలిస్తే కల్తీ విత్తనాలు, కల్తీ ఎరువులు, అతివృష్టి, అనావృష్టి, గిట్టుబాటు ధరలు మొదలైన సమస్యలు యధాతథంగా కొనసాగుతుండగా, వ్యవసాయంలో కార్పొరేట్ రంగం ప్రవేశించి విత్తనాల మీద పేటెంట్లు సంపాదించుకొని రైతులతో ఒప్పందాలు కుదుర్చుకుని వారికి పేటెంటు ఉన్న విత్తనాలు మరొకరు వాడకూడదని, ఎవరైనా ఉపయోగిస్తే కోర్టుల ద్వారా వారికి జరిమానాలు విధించే పరిస్థితికి చేరడం మనం గమనించవచ్చు. చేతివృత్తులు అడుగంటిపోగా వ్యవసాయం మీద ఆధారపడ్డ అనేక వర్గాల ప్రజలు, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీలకు ఆశపడి తమ జీవన విధానాలను మార్చుకునే క్రమం కూడా మనకు కనబడుతుంది. అలాగే రాయలసీమలో నీళ్లు లేని స్థితిని, ఫ్యాక్షనిజంలో వచ్చిన మార్పులను కూడా మనం ఈ కథలలో గమనించవచ్చు. వర్తమాన సామాజిక చరిత్రను ఆధునిక కథ అందిస్తుంటే ఆ కథలను గుదిగుచ్చి క్రమం తప్పకుండా అందించడం వల్ల కథాసాహితి, చరిత్ర గమనాన్ని రికార్డు చేస్తోంది అనడం సహేతుకమైనదే.

ఇక *కథ 2019* విషయానికి వస్తే ఈ సంకలనంలో 17 కథలున్నాయి. వాటితో పాటుగా మరొక 24 కథలు ఆ సంవత్సరంలో వచ్చిన చదవదగ్గ మంచి కథలుగా సంపాదకులు పేర్కొన్నారు. వీటితో పాటు దేవరకొండ బాలగంగాధర తిలక్ శతజయంతి సంవత్సరం సందర్భంగా ఆయన 1965లో రాసిన దేవుడ్ని చూసినవాడు కథ కూడా ఇందులో చేర్చారు. ఈ 17 కథలు ఈనాటి సమాజంలోని విభిన్న పార్శ్వాలను పాఠకుల ముందుకు తీసుకువస్తాయి.





ఈ సంకలనంలోని కథల కథాంశాలను పరిశీలిస్తే రైతు జీవితం సమస్యల చుట్టూ అల్లిన కథలు ఐదు (నాలుగో ఎకరం, లోపలి చొక్కా, వేదవతి, వృద్ధి, ఇత్తనాల చెనిక్కాయలు వలుస్తూ). స్త్రీలు, స్త్రీల సమస్యలు, లైంగికాంశాల చుట్టూ పరిభ్రమించే కథలు ఆరు (కొట్రవ్వ, ఊపిరి, నేను...తను...అతను.., నిశీధి శలభం, కేరాఫ్ బావర్చి, మిట్టమధ్యాహ్నం నీడ). ఆఫీస్ ఇంట్లోకి చొరబడకూడదనే కాలం నుంచి ఇల్లే ఆఫీస్ అయిన కాలానికి మారిన ఉద్యోగ జీవితాన్ని, తద్వారా ఉత్పన్నమవుతున్న జీవన సంబంధాల విచ్ఛిత్తిని ఆవిష్కరించిన కథ డబుల్నాట్. ఒకప్పుడు వామపక్ష భావజాలంతో వెలిగిన ఇల్లు తర్వాత వారసుల కాలంలో ఎలా మార్పు చెందిందో వివరించిన కథ మధురాంతకం నరేంద్ర సావిత్రి ఇల్లు. అగ్రవర్ణాలలో ఆదిపత్యం కొనసాగించిన బ్రాహ్మణ వర్గంలోని పేదరికాన్ని అందులోనూ తక్కువగా చూడబడే శ్రాద్ధకర్మలు నిర్వహించే బ్రాహ్మణుల జీవన విధానాన్ని చూపించిన కథ చింతకింది శ్రీనివాసరావు కుర్రుపోట్ల పుణ్యతిథి. శ్రీకాళ హస్తి ప్రాంత చరిత్రను కళ్లకు కట్టినట్లు చూపించిన కథ మునిసురేష్ పిళ్లె తపసుమాను. పల్లెల్లోని దళితుల్లోకి క్రైస్తవ్యం చొచ్చుకు పోయాక పాస్టర్లు (మతబోధకులు) వారిని విడదీసి చోద్యం చూస్తున్న విపరీతధోరణిని వ్యక్తం చేసిన కథ ఇండ్ల చంద్రశేఖర్ దేహయాత్ర.

ఈ సంకలనంలోని కథలలో ప్రత్యేకంగా చెప్పుకోవలసిన కథ శ్రీరమణ నాలుగో ఎకరం. దేశానికి అన్నం పెట్టే రైతు ప్రభుత్వాలు, కార్పొరేట్లు కలిసి తవ్విన ఊబిలో దిగబడిపోయాడు. కాలు చెయ్యి కదిలించలేని స్థితికి నెట్టబడ్డాడు. క్రమంగా వ్యవసాయ పనిముట్లు అయిన కాడి, మేడి, జడ్డిగం, నాగలి, బండి లాంటి వాటితోపాటు ఎడ్లకు అలంకరించే అనేకరకాల పట్టెడలు దాదాపుగా పురావస్తు ప్రదర్శనశాలలో చేరి పోయాయి. నా చిన్నతనంలో రెండో తరగతిలో ఒక కథ వుండేది. గ్రామంలో ఒక రైతు ఇంట్లో పెళ్లివేడుక జరగాలంటే గ్రామంలోని అన్ని వృత్తుల వారి సమష్టి కలయిక ఎలా ఉండేదో తద్వారా స్వయం పోషితగా గ్రామం ఎంత సుఖసంతోషాలతో ఉండేదో చెప్పే కథ అది. కానీ మారిన కాలంలో అటువంటి పరిస్థితి ఎక్కడా కనబడదు. గ్రామంలో వ్యవసాయం, వ్యవసాయ పనిముట్లు, పండుగలు, పబ్బాలు, ఎడ్ల పందాలు, వర్షం పడని కాలాన పండరి భజనలు, గుళ్ల లోని వేడుకలు- ఇలాంటి ఎన్నో అంశాలను ఈ కథలో రికార్డు చేశారు శ్రీరమణ. ముందు ముందు కనపడ కుండా పోయే వస్తువుల నుండి మానవ సంబంధాల వరకు ఈ కథలో ప్రక్షిప్తం చేశారు. కాని కాలం వచ్చి వ్యవసాయం మూలనపడి రియల్ ఎస్టేట్ రంగం వ్యవసాయ భూములలోకి అడుగుపెట్టిన తర్వాత చోటుచేసుకున్న డబ్బు సంబంధాలు- ఇటీవల రాజధాని అమరావతి ప్రాంత రైతుల స్థితిగతుల్ని గుర్తుకు తెచ్చాయి.

దాదాపుగా ఇటువంటిదే వ్యవసాయంలో వచ్చిన మార్పుల్ని, ప్రభుత్వపు రకరకాల పథకాల వల్ల రైతుకూలీలుగా ఉండే దళితుల జీవన విధానంలో వచ్చిన మార్పులు వ్యక్తం చేసిన కథ కొలకలూరి ఇనాక్ వృద్ధి. శ్రీరమణ కథలో పూర్తిగా గ్రామీణ వాతావరణం ఉన్నప్పటికీ సంభాషణల్లో పెద్దగా మాండలిక భాష కనిపించదు. కానీ ఇనాక్ కథలో 'మాకేం గాడు బట్టింది? మేం రాం' అంటూ ప్రారంభించి 'ఆళ్లేమో నీడపట్టునుండాలా? మేమేమో ఎండనకా వాననకా పన్జేయాలా? మా వల్లగాదు పొండి' అనీ, 'ఓసి మీ

దుంపల్దేగా' లాంటి పదాలతో కొంత స్థానికత కనబడుతుంది.

సన్నపురెడ్డి వెంకటరామిరెడ్డి లోపలి చొక్కా కథ వ్యవసాయపు తరానికి చెందిన రామయ్య తన కొడుకు అప్రయోజకుడుగా మారి, తాగి తందనాలాడుతూ ఇంటిని పట్టించుకోకుండా ఉంటే తాను ఇంట్లో ఉండలేక ఆశ్రమానికి వెళ్లిపోవాలని బయలుదేరి, కుటుంబ సంబంధాలు తెంచుకోలేక తిరిగి వచ్చే ఇతివృత్తంతో నడిచే కథ.

స్త్రీల సమస్యల్ని ప్రతిబింబించిన మన్నెం సింధు మాధురి కొత్రవ్వ, ఉమా నూతక్కి మిట్ట మధ్యాహ్నం నీడ కథలు స్త్రీలపై జరుగుతున్న లైంగిక దాడి నేపథ్యంగా వచ్చిన కథలు. కొత్రవ్వ గొర్రెలు మేపుకుంటూ తిరిగే కురబజాతి స్త్రీ. కానికాలాన భర్త అనారోగ్యంతో మంచానబడితే మరుదులు ఆమెను ఆక్రమించి భర్త కళ్ల ముందే అనుభవిస్తుంటే ఆమె పడిన మానసిక వేదన ఈ కథలో కళ్లకు కట్టినట్లు వర్ణించారు రచయిత్రి. అటువంటిదే ఉమా నూతక్కి కథ మిట్టమధ్యాహ్నపు నీడ. పసితనపు దేహంమీద జరిగిన లైంగికదాడి ఆ పసిమనసును ఎంతగా గాయపరిచిందో తెలియజేసే కథ. కొట్టం రామకృష్ణారెడ్డి నేను... తను... అతను... కథ స్త్రీ మానసికస్థితిపై, ఇష్టాయిష్టాలపై భర్త చేసిన అణిచివేత, అతని అనంతరం, తను పోగొట్టుకున్న స్వేచ్ఛను హాయిగా అనుభవించడం లాంటివాటిని పాఠకుల ముందుకు తెస్తోంది.

విద్య, వైద్యం, సాంకేతికతల నుండి నిత్యావసర వస్తువుల దుకాణాల వరకూ కార్పొరేట్ రంగం ఎంతగా విస్తరించిందో మన కళ్లముందు కదలాడే సత్యం. జి. ఉమామహేశ్వర్ పునరావృతం కథ రెండు ఐటి కార్పొరేట్ కంపెనీల మధ్య నడిచే ప్రచ్ఛన్న యుద్ధాన్ని, వారి మధ్యలోకి మూడవవాడు వచ్చి చొరబడకుండా పరోక్షంగా వారు చేసుకునే ఒప్పందాలు వివరించిన కథ. ఈ కథ చదువుతుంటే తెలుగునాట విద్యావ్యవస్థను అధీనం చేసుకున్న రెండు కార్పొరేట్ సంస్థల తీరుతెన్నులు గుర్తుకు వస్తాయి.

చివరిగా తిలక్ శతజయంతి సంవత్సరం సందర్భంగా ప్రచురించిన దేవుణ్ని చూసినవాడు తిలక్‌ను పునః పరిచయం చేసిన కథ. తిలక్ అమృతం కురిసిన రాత్రి కవితాసంపుటితో కవిగా ఎంతటి ఉన్నత శిఖరాలను అధిరోహించాడో అదే స్థాయిలో ఊరి చివర ఇల్లు, సుందరి సుబ్బారావు, నల్లజర్ల రోడ్డు లాంటి ఆయన కథలు కనబడతాయి. గవరయ్య భార్య లేచిపోయింది అంటూ ప్రారంభమయ్యే ఈ కథలో గవరయ్య వ్యక్తిత్వాన్ని, గ్రామంలోని పెద్ద మనుషుల మానసిక స్థితిని అద్భుతంగా చిత్రిస్తూనే, చివరకు తిరిగి వచ్చిన భార్యను, ఆమె బిడ్డను, గవరయ్య దగ్గరకు తీసిన విధానం గొప్పగా వ్యక్తీకరిస్తాడు రచయిత.

తెలుగు కథాచరిత్రలో ఇప్పటికే సుస్థిర స్థానం సంపాదించుకున్న కథాసాహితి ఇకముందు కూడా ఇలాగే కొనసాగాలని తెలుగు కథ ఉన్నంతకాలం కథాసాహితి వారి కథాసంకలనాలు వెలువడుతూనే ఉండాలనే ప్రగాఢ ఆకాంక్షతో సంపాదకులకు అభినందనలు అందజేస్తున్నాను.

కథ మీద ఉన్న ప్రేమతో గత 20 సంవత్సరాల నుండి తానావారు కథాసాహితికి అందిస్తున్న ప్రోత్సాహం చాలా విలువైనది. వారి ప్రోత్సాహం వలన కథాసాహితి అతి తక్కువ ధరకు ఈ కథా సంకలనాలను అందిస్తోంది. ఒక పాఠకునిగా అందుకు తానా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ❀

కథ

✻ సుస్మిత



# HIRAETH

**X12OJ**కి ఎదురుగా ఉన్న తెర మీద తన విశ్రాంతి సమయం దగ్గరపడుతున్నట్టు కని పిస్తోంది. ఇంకాసేపు P45XDతో మాట్లాడితే బాగుండుననిపించింది. అప్పటికే ఆలస్యమ యింది. రెస్ట్ మోడ్‌లోకి వెళ్లేందుకు OJ శరీరం సిద్ధమవుతోంది. చుట్టూ ఉన్న వెలుగు తగ్గిపోతోంది.

"ప్రొఫెసర్ P, మీ ఏక్టివ్ మోడ్ మొదటి స్లాట్‌లో నాతో కమ్యూనికేట్ చేస్తారా?" అన్న ప్రశ్నకి స్క్రీన్ మీద సమాధానం ఆకుపచ్చగా కనిపించి ఆగిపోయింది.

OJకి గత ఆరునెలలుగా ప్రొఫెసర్ Pతో కలిసి పనిచేసే అవకాశం కలిగింది. అప్పటినుంచీ OJ దిన చర్య పూర్తిగా మారిపోయింది. మొదట వారిద్దరి కేలెండర్లు కలవడానికి ఒక రోజు పట్టింది. ఆపై అంతా సజావుగా సాగిపోతోంది.

ప్రొఫెసర్ Pతో కలిసి OJ చేస్తున్న ప్రాజెక్ట్ చాలా చిత్రమైనది. పుట్టి బుద్ధెరిగాక ఇప్పటిదాకా ఇలాంటి మాడ్యూల్ ఒకటి ఉండచ్చని కూడా తను ఊహించ లేదు. వచ్చే ఏడాదిలో OJకి గర్భధారణ సమయం రాబోతోంది. అప్పుడెలాగూ క్రిటికల్ ప్రాజెక్ట్స్ చేసే అవకాశముండదు. ఈలోగా ఇలాంటి పని నేర్చు కోవడం ఉత్సాహంగా అనిపిస్తోందామెకి. (కౌన్సిల్ నియమాల ప్రకారం 'ఆమె' అనకూడదు కానీ సౌలభ్యం కోసం తప్పదు కదా!)

ఉదయం నిద్రలేవగానే చకచకా OJ పనులన్నీ అయిపోతాయి. వ్యాయామం చేయించే గది ప్రతీ ఇంట్లోనూ ఉంటుంది. ఉదయం అందులోకి వెళ్లగానే శరీరపు బరువు కొలిచి, లోపలి అవయవాల ఆరోగ్యాన్ని అంచనా వేసే స్కాన్ నిశ్శబ్దంగా జరిగి పోతుంది. బరువుకి తగ్గ వ్యాయామం పూర్తయ్యేదాకా శరీరం పలుదిశలుగా సాగదీసే మెషీన్‌కి అప్పగించేసి మెదడుకి విశ్రాంతి ఇవ్వడం OJకి అలవాటు. ఆ తరువాత శుభ్రపడి వచ్చేసరికి ఆరోజు చెయ్యాల్సిన పనికితగ్గ ఆహారం సిద్ధంగా ఉంటుంది.

సెంట్రలైజడ్ కెఫెటేరియా నుంచి ఎవరికి తగిన ఆహారం వారికి రావడంలో సదుపాయాలు కౌన్సిల్ లెక్కవేయడంతో, OJ పుట్టడానికి నాలుగు తరాల ముందే ఇళ్లలో వంటిల్లు అనే భాగం మాయమైపో యింది. అయితే OJకి ఉన్న సహజమైన కుతూహలం వలన వంటిల్లు ఎలా ఉంటుందో విజువల్ లైబ్రరీలో చూసి తెలుసుకుంది. అప్పట్లో ఇంట్లోనే వంటచేసుకు తినే సదుపాయం ఉండడం, వ్యాయామం ఎవరికి వారే చెయ్యాల్సి రావడం వలన ప్రజల బరువు, ఆరోగ్యం కౌన్సిల్ చేతిలో ఉండేది కాదు. అనారోగ్యాన్ని సరిచేసేకంటే రాకుండా చూసుకోవడమే పూర్ణాయుర్దా యానికి దారి అని మనుషులందరికీ తెలుసు. ఎందుకంటే ఒక మనిషిని పుట్టించడం, పోషించడం, కోల్పోవడం కూడా చాలా శ్రమ, వనరుల ఖర్చుతో కూడుకున్న విషయాలు.

ఇవన్నీ తెలుసుకునేసరికి వంటిల్లంటే ఉన్న కాస్త ఆసక్తి OJ బుర్రలోంచి పారిపోయింది. ఈ క్రమంలో నేటి తరం కోల్పోయినది ఒకటుంది. పలువరస... ప్రజ లకి దంతాలు మాత్రమే ఉన్నాయి. పూర్వం రకరకాల పదార్థాలు తినేందుకు నోట్లో రకరకాల పళ్లుండేవట. కౌన్సిల్ నిర్ణయించిన పరిమితమైన ఆహారపుటల వాట్లతోపాటు పరిణామంలో మనిషి పలువరసా మారిపోయింది. OJకి దంతాల వరుస మధ్యలో ఒక పన్ను మాత్రం భిన్నంగా కనిపిస్తుంది.

*

మర్నాడు ప్రొఫెసర్‌ని OJ నేరుగా ప్రాజెక్ట్ వివరాలు తెలుసుకోవాలనుందని అడిగేసింది. మామూలుగా అయితే జూనియర్ హ్యూమన్ అలాంటి వివరాలడిగితే కాదనే అవకాశమే ఎక్కువ కానీ OJ పుట్టాక ఇప్పటిదాకా ఎలాంటి నియమాలూ ఉల్లంఘించకపోవడం ఆమెకి కలిసొచ్చింది. ప్రాజెక్ట్ సెక్యూరిటీ దృష్ట్యా వివరాలన్నీ ప్రొఫెసర్ ద్వారా తెలియాల్సిందే కానీ నేరుగా లైబ్రరీ యాక్సిస్ దొరకదు.

"ఇప్పుడు మనం పరిశీలిస్తున్న మెదడుని ఎలా ఎంపిక చేశారు?" అడిగింది OJ.

"అది పూర్తిగా కౌన్సిల్ నిర్ణయం. మనిషి కాలం అయిపోయాక డిస్పోజ్ చెయ్యకుండా రీసర్చ్‌దాకా వచ్చే శరీరాలు రెండు రకాలు." ప్రొఫెసర్ సమాధానం తెర మీద ప్రత్యక్షమయింది.

"అవును. మరణించిన వ్యక్తిలో అనారోగ్యం ఉంటే పరిశీలించడానికి. కానీ ఈ శరీరం HBAR కేటగిరీ కాదుకదా. మెదడు మాత్రమే ఎందుకు పరిశీలిస్తున్నామని."

కొన్ని సెకన్ల విరామం తరువాత ప్రొఫెసర్ సమా ధానం ఫ్లాష్ అయింది.

"రెండో రకాన్ని ప్రత్యేకమైన సందర్భాల్లో మాత్రమే డీకోడ్ చేస్తాం. ఈ వ్యక్తి వయసు నూట ఇరవై సంవత్సరాలు. ఒక తెగకి చెందిన ఆఖరి మనిషి. అతని

మెదడులోని జ్ఞాపకాల్లో ప్రపంచానికి ఉపయోగపడే సమాచారం ఉందేమో అని వెతకడమే మన పని.''

*

మానవజాతి ఎంత అభివృద్ధి చెందినా ఛేదించ లేని రహస్యాలు రెండు శరీరభాగాల్లో మిగిలి పోయాయి. మెదడు, గర్భకోశం. ఈ రెండిటి విషయం లో ప్రయోగాలు పూర్తిగా విజయవంతం అయ్యాయని కౌన్సిల్ చెప్పలేకపోతోంది. వేలాదిమంది శాస్త్రవేత్తలు నిర్విరామంగా ఈ రెండు అవయవాలకీ ప్రత్యామ్నా యాలని కనిపెట్టాలని ప్రయత్నం చేస్తున్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుతూ మనిషి ఆయుర్దాయా న్నైతే నూట పాతికేళ్లదాకా పెంచారు కానీ ముసలి తనంతో కలిసి చివరికి వచ్చే చావుని మాత్రం ఆపలేక పోతున్నారు. అదొక్కటి సాధిస్తే ఉన్న జాతిని కాపాడు కుంటూ, కొత్త పుట్టుకన్నది లేకపోయినా చిరకాలం గడిపేయవచ్చని ఒక అంచనా. ప్రస్తుతానికి మనిషి మరణించాక కూడా మెదడుని సిములేటర్ సహాయం తో డీకోడ్ చెయ్యడమనేది శాస్త్రజ్ఞులు సాధించిన విజయం. 'తన జీవితకాలంలో ఒక మనిషి సంపా దించిన విజ్ఞానాన్ని మరణం వలన జాతి కోల్పోవా ల్సొస్తే ఎలా?' అనే ప్రశ్నకి సమాధానమే బ్రెయిన్ డీకోడింగ్. సాధారణంగా శాస్త్రవేత్తలు మరణించి నప్పుడు చేస్తారది.

అలాగే ఏడున్నర నెలలపాటు గర్భసంచిలో ఉండనిదే బిడ్డ పుట్టే అవకాశమూ లేదు. మొదటి టెస్ట్ ట్యూబ్ బేబీ పుట్టి శతాబ్దాలు గడిచినా ఇంకా మనిషి అవసరం లేకుండా పూర్తిగా ప్రయోగశాలలోనే శిశు వుల్ని తయారుచేయలేకపోతున్నారు. కౌన్సిల్ ప్రతి ప్రయోగాన్నీ ఒక ఛాలెంజ్‌లాగే తీసుకుంటోంది.

నాలుగో ప్రపంచయుద్ధం తరువాత ప్రపంచ దేశాలన్నీ కలిసి గ్లోబల్ కౌన్సిల్‌గా ఏర్పడ్డాయి. భూమ్మీద పెరిగిన ఉష్ణోగ్రత, తరిగిపోతున్న వనరులు మానవుల్ని ఒక తాటిమీదకి తీసుకొచ్చాయి. గ్లోబల్ వెల్ బీయింగ్ అగ్రిమెంట్‌లో రాసుకున్నవన్నీ OJతో సహా భూమ్మీద ఉన్న నలభై మిలియన్ల ప్రజలకీ కంఠో పాఠం. ఆ అగ్రిమెంట్ పై జాతి మనుగడ ఆధార పడింది. 'అసమానతలు లేని సమాజం కోసం ఇదే భూమి మీద ఎందరో కలలు కన్నారని, అలాంటి సమ సమాజ స్థాపనే గ్లోబల్ అగ్రిమెంట్‌కి మూలకారణమని' అగ్రిమెంట్ మొదటి వాక్యంలోనే ఉంటుంది. అనేకా నేక ఈతిబాధల్లో కూరుకుపోయిన ప్రజలని కౌన్సిల్ కాపాడి గీతల మధ్య నిలబెట్టే సాహసం చేసి విజయం సాధించింది.

భూమ్మీద అందరూ సమానం. అందరినీ ప్రకృతి భీభత్సాల నుంచి కాచుకుని, వనరుల్నీ, విజ్ఞాన విజ యాలనీ సమానంగా పంచడం, అంతరించిపోయిన వృక్షజాతుల్ని ప్రయోగశాలల్లో పెంచి నేలమీద ట్రాన్స్ ప్లాంట్ చేయడమే కౌన్సిల్ ధ్యేయం. అందుకోసం ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో తమ పని తాము చేయాల్సిందే. అంత కష్టపడుతున్నారు కాబట్టే ఈమధ్యే తొలి వేప మొక్క నేలలో వేడిని తట్టుకుని బతికిన సంబరం అందరి స్క్రీన్‌ల మీదా ఆకుపచ్చగా మెరిసింది.

వందల ఏళ్లుగా అస్తవ్యస్తమైపోయిన ఋతు చక్రాన్ని వెనక్కి తీసుకురావడానికి మనిషి చెయ్యని ప్రయోగం లేదు. ఒకప్పుడు గింజ పడి మొక్క మొలిచే దంటే OJ తరంలో ఎవరూ నమ్మరు. వనరులు ఇగిరి పోకుండా ఏం చెయ్యాలో తెలియక కౌన్సిల్ మాత్రం సతమతమవుతోంది. వేరే గ్రహమేదీ అనుకూలమైన కక్ష్యలో తిరగట్లేదనేది నిశ్చయమైపోయినట్టే. మిగిలిన దల్లా విశాలమైన, ఎర్రటి భూమి.

*

"నాకేమీ ప్రత్యేకమైన రీడింగ్స్ కనిపించడం లేదు." OJ ప్రొఫెసర్‌కి కమ్యూనికేట్ చేసింది.

"గ్రే ఏరియా 35లో కొంత రీ రన్ చెయ్యాల్సి ఉంటుంది. రేపు ఉదయం చూద్దాం," అని సమాధాన మొచ్చింది.

స్క్రీన్ ముందు నుంచి లేచి ఆరోజు కేలండర్‌లో తరువాతి స్లాట్ ప్రకారం ఆడియో లేబ్‌లోకి వెళ్లింది OJ.

మూడవ ప్రపంచయుద్ధంలో కార్చిచ్చులా వ్యాపించిన వైరస్‌ల నుంచి తప్పించుకోడానికి మానవ జాతి అతిపెద్ద మార్పుకి గురయ్యింది. సంఘజీవనం

మరచిపోయి ఎవరి పాడ్‌లలో వారు ఉండాల్సిందే. అప్పటికే వచ్చిన సాంకేతిక విప్లవం ఏ పనైనా బయటికి కదలకుండా, అవసరమైన చోట రోబోల సహాయంతో చెయ్యగల సదుపాయాన్ని ఇచ్చింది. కాలం గడిచేకొద్దీ వాడుక తగ్గి పరిణామక్రమంలో మనుషుల స్వరపేటిక మూసుకుపోవడం మొదలయింది. ఊపిరికీ, ఆహారానికీ ఇబ్బంది కలుగుతోంది కనుక, ఇక తప్పక అందరి ఇళ్లలోనూ స్పీచ్ లేబ్‌లు ఏర్పరుచుకోవాల్సి వచ్చింది. అనుదినం కౌన్సిల్ సిలబస్ ప్రకారం గొంతుకి వ్యాయామాలు చెయ్యాల్సినదే. OJకి తన దినచర్యలో విసుగొచ్చేది ఇలాంటప్పుడే.

ఇంతలో ఒక దేశాధిపతి టోర్నడోలో న్యూక్లియర్ బాంబ్ వేసి అంతకుముందు ఎప్పుడూ లేని విధంగా ప్రకృతితో నాలుగో ప్రపంచయుద్ధానికి తెర తీశాడు. అలా అతని పేరు ప్రపంచ చరిత్రలో మిగిలిపోయింది. ఆ ప్రళయ బీభత్సం సద్దుమణిగాక బతికున్నవారంతా గ్లోబల్ కౌన్సిల్ ఆవిర్భావానికి కృషిచేశారు.

స్పీచ్ లేబ్‌లోంచి బయటికొచ్చి రొటీన్ హెల్త్ చెకప్ చేసుకుంటూ మానిటర్ చూసింది OJ. తన గర్భధారణ ఇంకెన్ని నెలల్లో ఉందా అని. అప్పుడే మానిటరింగ్ మొదలవడం ఆశ్చర్యమనిపించిందామెకు.

కౌన్సిల్ అదుపులోకి తీసుకున్న మరో విషయం స్త్రీల గర్భధారణ. ఒక వ్యక్తి కాలంచేసిన రెండేళ్లకి ఒక బిడ్డ పుట్టడంతో సమతుల్యంగా వనరులు సరిపోతున్నాయి. ఎంపిక అయిన స్త్రీ లేబ్‌లోంచి పిండాన్ని తన కడుపులోకి ఆహ్వానిస్తుంది. ఏడున్నర నెలల తరువాత బిడ్డని ప్రసవించి నర్సరీలో అప్పగించడంతో పని పూర్తయినట్టు. పిల్లల్ని పెంచే ప్రాజెక్ట్‌తో ఆమెకు సంబంధముండదు.

OJ నిద్రలోకి వెళ్తూ అనుకుంది. 'తొమ్మిది నెలలు మోసేవారట. పైగా నొప్పి భరించే ప్రసవం ఉండేదట. రోబో సర్జన్ లేకపోతే ఏమైపోతామసలు! థాంక్స్ టు టెక్నాలజీ,' అని.

*

"గ్రే 35 ఇంపల్సివ్ రెస్పాన్స్ నోటెడ్." కమ్యూనికేట్ చేసింది OJ.

ప్రొఫెసర్ దగ్గరనుంచి రెస్పాన్స్ రాలేదింకా. ఆ భాగపు నిర్మాణాన్ని సూక్ష్మస్థాయిలో డీకోడ్ చేసి అర్థం చేసుకోడానికి ప్రయత్నం చేస్తోంది.

"నోటెడ్. రీడింగ్స్ మేచ్ అవలేదు. ఇంకోసారి రన్ చేయ,"మని ప్రొఫెసర్ రెస్పాన్స్ వచ్చింది.

గజిబిజిగా ఉన్న ఫలితాలని ఇద్దరూ కలిసి రోజుల తరబడి డీకోడ్ చేసి కౌన్సిల్‌కి పంపారు.

ఈ పరిశోధనలో తనకర్థం కానివి తెలుసుకునే హక్కు తనకి ఉందని OJ ప్రొఫెసర్‌ని ఒప్పించింది.

"కౌన్సిల్ అన్నీ గమనిస్తుందనే విషయం గుర్తుంచుకుని, అవసరమైన ప్రశ్నలే వెయ్యమని" OJకి ప్రొఫెసర్ హెచ్చరిక నారింజరంగులో తెరమీద కనిపించింది.

"తెగలో చివరి మనిషి అంటే ఏమిటి? ఆ మెదడు దాచుకున్న జ్ఞాపకాల అర్థమేమిటి?" అని సూటిగా అడిగింది OJ.

"కౌన్సిల్ ఏర్పడిన కొత్తలో నియమాలకి విరుద్ధంగా పుట్టిన బిడ్డ డిఎన్ఏతో మేచ్ అయింది ఈ బ్రెయిన్. ఇందులో మిగిలిన జ్ఞాపకాలే మనం డీకోడ్ చేసాం."

"విరుద్ధంగా అంటే? తెగలో ఆఖరి మనిషి అని ఎలా నిర్ణయిస్తారు?" చురుకుగా అడిగింది OJ.

"ఈ వ్యక్తి మేల్. బిడ్డని పుట్టించే అవకాశం రాని ఒక మగవాడు, స్పెసిఫిక్ జీనోమ్‌ని మోసుకొచ్చిన ఆఖరివాడు. X12OJ, ఇక ప్రశ్నలు చాలనుకుంటా," ప్రొఫెసర్ హెచ్చరిక.

"విరుద్ధంగా పుట్టడమంటే?"

"అసలు వ్యక్తి లైంగికత బయటికి చెప్పడమే తప్పు. డోంట్ ఆస్క్ డోంట్ టెల్..." అంటున్న ప్రొఫెసర్ మాటలు నారింజరంగులోంచి ఎరుపులోకి ఏ క్షణమైనా మారుతాయని అర్థమయింది OJకి.

"అతను బతికిలేడు కదా, పరవాలేదు. ఏ నియమాలకి విరుద్ధంగా పుట్టిన వ్యక్తో చెప్పేస్తే చాలు. ఇంకేమీ అడగను."

"వందలేళ్ల క్రితం కాప్యులేషన్ వలన పుట్టిన వ్యక్తికి వారసుడితను. ఆ జీనోమ్‌లో అంతరించి

పోయిన ప్రత్యేకమైన అనుభూతులట... అవే మనకి కనిపించిన ఇంపల్సివ్ రెస్పాన్స్. కానీ అవి సైంటిఫిక్‌గా మానవజాతికి ఉపయోగపడేవిగా నాకేమీ అనిపించ లేదు. కౌన్సిల్ రద్దుచేసిన వాటిలో సహజ సమాగమం మొదటిది. డీ కమిషన్ చేసినవాటితో మనకేం పని?”

“అంటే?”

OJ ప్రశ్నకి ప్రొఫెసర్ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఇకరాదని అర్థమై చకచకా జీనోమ్ మెమొరీని రన్ చేసి చూసింది. ఒక్కో చుక్కా కలిపి ఏదో మహాద్భుత చిత్రాన్ని ఆమె ముందు ఆవిష్కరించిందా అణునిర్మాణం.

*

ఎవరూ చూడని ఆకాశంలో అతి దూరంగా నలకంత చంద్రవంక మెరుస్తోంది.

రెస్ట్ మోడ్‌లోకి వెళ్తున్న OJ శరీరాన్ని ఆలోచనలు తట్టి లేపుతున్నాయి. ఎవరూ నోరు తెరిచి చెప్పని సత్యం నెమ్మదిగా అర్థమవుతోంది.

ప్రాణం లేని వస్తువుల చల్లని స్పర్శ కాకుండా ఏదో కావాలని ఆమె కోరుకుంటోంది.

దేహపు కర్తవ్యమింకేదో ఉన్నట్టు జలదరించింది. అవయవాలకు అతీతంగా లోపలెక్కడో ఉద్వేగం రాజుకుంటోంది.

వందల ఏళ్ల క్రితం దానినే ఒంటరితనమనే వారు.

ఎప్పుడో ఈ భూమి మీద ఇద్దరు స్త్రీ పురుషుల మధ్య జరిగిన సంఘటనని ఆమె మస్తిష్కం ఊహించుకునే ప్రయత్నం చేస్తోంది. వెనక్కి తిరిగివెళ్లలేని దూరమేదో, అందుకోలేని కాలమేదో ఆమెని భరించలేని వేదనకి విడిచిపెట్టింది.

మూసుకున్న OJ రెప్పల చాటున మునుపెరుగని చెమ్మ ఊరి కన్నీటి కాలువలు కట్టింది. దుఃఖంలోంచి ఆమె నిస్సత్తువగా నిద్రలోకి జారిపోయింది.

*


స్మశానభూమిలో ఆ ఇద్దరూ రేగుతున్న మంటలకు దూరంగా పరిగెడుతున్నారు. గుండెలవిసిపోయేలా రొప్పుతూ పరిగెడుతున్నారు.

శిథిలమైపోయిన భవనపు నీడకి చేరుకొని అలుపు తీర్చుకున్నారు. మన్నులోంచి లేచిన మొలకల్లా నిటారుగా నిలబడి చేతులు కలుపుకున్నారు. నింగినుంచి జారిన చినుకుల్లా పెనవేసుకున్నారు.

ఆమె పెదవుల్ని అందుకున్న అతనిలో విస్ఫోటనం. అతని దేహాన్ని అల్లుకున్న ఆమెలో ప్రకంపనలు.

ప్రకృతిసాక్షిగా నిరంతరాయంగా జరిగిపోవాల్సిన సృష్టికార్యం తరాలు గడిచేకొద్దీ అంతరించిపోతూ ఆఖరిసారి తన ఉనికి నిలబెట్టుకునే ప్రయత్నం చేసింది. ❀




Vadilal
Ice creams
రుచికరమైన అనుభూతి
Relish the most authentic Indian treats from Vadilal,
a brand with a 100-year-old legacy of
serving goodness and happiness.
MANGO DOLLY
KESAR MOHINI
TENDER COCONUT
KULFI MALAI
KESAR PISTA
BUTTERSCOTCH
ALPHONSO MANGO ICE CREAM
BUTTERSCOTCH ICE CREAM
CHOWPATI KULFI
CASSATTA
Made From 100% Milk
NO EGGS.
NO PRESERVATIVES.
NO ARTIFICIAL FLAVORS.



శ్రీ అట్లూరి & జలపతి

# టాలీవుడ్ రౌండప్ 2020: 2 నెలలు అదుర్స్, 8 నెలలు బెదుర్స్

గత దశాబ్ద కాలంలో ప్రతి ఏడాది 150 నుంచి 190 సినిమాలు థియేటర్లలో విడుదలయ్యాయి. 2020లో థియేటర్లోకి వచ్చిన సినిమాల సంఖ్య కేవలం 50 మాత్రమే. ఈ నంబర్ చాలు 2020లో తెలుగు సినిమా పొజిషన్ ఏంటో చెప్పడానికి.

లాక్‌డౌన్ వల్ల థియేటర్లు మూతబడడమే ప్రధాన కారణం సినిమాల సంఖ్య తగ్గడానికి. కరోనా సంక్షోభం అన్ని వ్యాపారాలపై దారుణమైన నెగెటివ్ ఇంపాక్ట్‌ని చూపించింది. అందులో సినిమా ఇండస్ట్రీపై ఆ ప్రభావం ఎక్కువ పడింది. విడుదలైన ఈ 50 సినిమాల్లో 45 సినిమాలు కూడా జనవరి, ఫిబ్రవరి,



మార్చి నెలల్లో వచ్చినవే. థియేటర్లు ప్రారంభమైన తర్వాత డిసెంబర్లో వచ్చిన రామ్‌గోపాల్‌వర్మ మర్డర్, సాయితేజ్ నటించిన సోలో బ్రతుకు సో బెటర్ మాత్రమే చెప్పుకోదగ్గవి.

ఒకవిధంగా చెప్పాలంటే 2020 బాక్సాఫీస్ రిపోర్ట్ కేవలం రెండు నెలలకు సంబంధించిందే. లాక్‌డౌన్ వల్ల తెలుగుసినిమా ఇండస్ట్రీకి డైరెక్ట్‌గా ఓటిటిలో సినిమాలను విడుదల చెయ్యొచ్చు అని తెలిసింది. అలా డజన్‌కి పైగా సినిమాలు స్ట్రీమ్ అయ్యాయి. కొన్ని సినిమాలు ATT (అంటే పేపర్ వ్యూ పద్ధతి)లో విడుదల అయ్యాయి. అయితే, OTT, ATTలలో సినిమాలు హిట్టా, ఫట్టా అనేది మనం తేల్చలేం. వాటికి బాక్సాఫీస్ నంబర్లుండవు కదా.

మొత్తంగా 50 సినిమాల్లో రెండు బ్లాక్ బస్టర్స్‌గా నిలిచాయి. రెండు సినిమాలు సూపర్ డూపర్ హిట్టయ్యాయి. ఒకటి హిట్. రెండు చిత్రాలు యావరేజ్. అంటే 50లో 5 మాత్రమే కాసులు తెచ్చాయి. ఎప్పటిలాగే విజయాల శాతం 10 శాతమే!

### నంబర్ వన్ హిట్

2020లో అతిపెద్ద బ్లాక్ బస్టర్... అల్లు అర్జున్ నటించిన అల వైకుంఠపురంలో. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ మూవీ మ్యూజికల్ సెన్సేషన్. ఇంటిగుట్టు అనే పాత సినిమా కథతో త్రివిక్రమ్ అందించిన ఎంటర్‌టైనర్‌కి జనం ఊగిపోయారు. నెలరోజులు

థియేటర్లు కళకళలాడాయి. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా దాదాపు 150 కోట్ల రూపాయలు కలెక్ట్ చేసింది. 2020లో నంబర్ వన్ హిట్. అలాగే, ఆల్ టైం అతిపెద్ద హిట్స్‌లో ఈ సినిమాకి నాలుగో ప్లేస్ దక్కింది.

### సెకెండ్ బిగ్గెస్ట్ హిట్

2020 సంవత్సరం ఎన్నో విచిత్రాలని పరిచయం చేసింది. మహేష్‌బాబు సినిమా కన్నా అమెరికా మార్కెట్‌లో అల్లు అర్జున్ సినిమా ఎక్కువ వసూళ్లు అందుకోవడం అనే విచిత్రం 2020 చూపించింది. సరిలేరు నీకెవ్వరు సినిమా సంక్రాంతి 2020 కానుకగా విడుదలయింది. మహేష్‌బాబు కెరీర్‌లోనే అతి పెద్ద హిట్‌గా నిలిచింది. కానీ అల వైకుంఠపురంలో దూకుడు ముందు ఇది నిలవలేదు. మహేష్ బాబు పాత సినిమాలను మిక్స్ చేసి తీశాడు అనిల్ రావిపూడి. కారణాలు ఏవైనా... ఈ మూవీ 130 కోట్ల రూపాయల వసూళ్లు అందుకోగలిగింది. ఆల్ టైం భారీ హిట్ సినిమాల్లో ఒకటిగా నిలిచింది.

### భీష్మ... హిట్

భీష్మ నితిన్ కి పెద్ద ఊరట. వెంకీ కుడుముల దర్శకత్వంలో నితిన్-రష్మిక హీరో హీరోయిన్లుగా వచ్చిన ఈ సినిమా నితిన్‌కి చాలా గ్యాప్ తర్వాత విజయాన్ని అందించింది. పాతిక కోట్లకు పైగా వసూళ్లు అందుకొంది.

### హిట్... యావరేజ్

విశ్వక్‌సేన్ హీరోగా నటించిన హిట్ సినిమా ఎబో యావరేజ్. నాని ఒక నిర్మాతగా ఉన్నాడు ఈ మూవీకి. థ్రిల్లర్ కాన్సెప్ట్‌లో రూపొందిన మంచి సినిమా. అయితే, క్లైమాక్స్‌ని దర్శకుడు సరిగా హేండిల్ చెయ్యలేదు. అందుకే యావరేజ్ హిట్‌గానే నిలిచింది. ఈ సినిమా ఇప్పుడు హిందీలో రీమేక్ కానుంది.

### సోలో బ్రతుకే సో బెటర్... బ్రేక్ ఈవెన్

9 నెలల పాటు థియేటర్లు బంద్ అవడం అనేది చరిత్రలో ఫస్ట్ టైం. కోవిడ్ 19 వల్ల జరిగింది. సుదీర్ఘ గ్యాప్ తర్వాత 50 పర్సెంట్ ఆక్యుపెన్సీ నిబంధనతో డిసెంబర్ రెండో వారంలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణల్లో



థియేటర్లు తెరుచుకున్నాయి. దాంతో సాయి తేజ్ నటించిన సోలో బ్రతుకే సో బెటర్ సినిమాకి చాలా అడ్వాంటేజ్ కలిగింది. ఫస్ట్ రెండు రోజులు యువత విరగబడి థియేటర్ల వద్దకు వచ్చింది. అయితే, సినిమాలో 'కంటెంట్' వీక్‌గా ఉండడంతో ఆ తర్వాత ఆ ఊపుని కొనసాగించలేదు. ఓవరాల్‌గా, ఈ మూవీ 10 కోట్ల వసూళ్లతో యావరేజ్ గా నిలబడింది.

*

### OTT ఉంటుంది... OTT నిలబడడం కష్టం!

థియేటర్లలో విడుదలయ్యే సినిమాలు తగ్గినా... నిర్మాతలకు మరో డోర్ ఓపెన్ అయింది. OTT వేదికపై సినిమాలు డైరెక్ట్‌గా విడుదల చేసుకునే వెసులుబాటు కలిగింది కరోనా సృష్టించిన సంక్షోభం వల్ల. ఈ డిజిటల్ మార్కెట్ సినిమా వ్యాపారాన్ని ఎలా నిర్దేశిస్తుంది? ఎలా మార్చేస్తుంది? అనేది ఇప్పుడే చెప్పలేం. ప్రస్తుతం ఇది తొలి దశ. భవిష్యత్‌లో పెద్ద సినిమాలు కూడా OTTనే ఎంచుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు. ఇప్పటికిప్పుడు ఇది పెద్ద సినిమాలకు సరైన వేదిక కాదు.

ఏది ఏమైనా, OTT ఒక రియాలిటీ. ఇకపై చిన్న



సినిమాలు దీంట్లోనే విడుదల కావొచ్చు. అయితే, OTTలాగే ATT అనే మరో కాన్సెప్ట్ వచ్చింది. కానీ అది మొదట్లోనే వికటించింది. రామ్‌గోపాల్‌వర్మ సినిమా లతో ఈ కాన్సెప్ట్‌కి మొదట్లో మంచి క్రేజ్ వచ్చింది. అయితే, తన సినిమాలను యూట్యూబ్ షార్ట్ ఫిలిమ్స్ కన్నా లో స్థాయికి మార్చేశాడు. దాంతో ఆ హైప్ మూణ్నాళ్ల ముచ్చటైంది.

అమృతారామం అనే చిన్న సినిమాతో OTT ట్రెండ్ మొదలైంది. ఈ సినిమా జీ5 ఆప్‌లో డైరెక్ట్‌గా విడుదలైంది. దాన్ని ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాత సత్యదేవ్ నటించిన *47 డేస్* కూడా వచ్చింది. దానికి కూడా రెస్పాన్స్ రాలేదు. అలాగే 'ఆహా' ఆప్‌లో నవదీప్ హీరోగా *రన్* అనే సినిమా విడుదలైంది. అది కూడా అంతే.

యూత్‌లో మంచి రెస్పాన్స్, సోషల్ మీడియాలో హంగామా సృష్టించిన OTT చిత్రాలు మాత్రం... *కృష్ణ అండ్ హిజ్ లీల* (నెట్ ఫ్లిక్స్), *భానుమతి రామకృష్ణ* (ఆహా). కథల కన్నా చెప్పిన విధానం ఆకట్టుకొంది. యూత్ రిలేట్ అయ్యారు. ఆ తర్వాత సత్యదేవ్ నటించిన *ఉమామహేశ్వర ఉగ్రరూపస్య* కూడా థియేటర్ల బాట వీడి నెట్ ఫ్లిక్స్‌లో డైరెక్ట్ గా ప్రత్యక్ష్యం అయింది. ఈ సినిమా విమర్శకుల ప్రశంసలు అందు కొంది. ఇండియాలో ఎక్కువమంది చూసిన సినిమా ల్లో ఇది కూడా ఒకటి అని నెట్ ఫ్లిక్స్ తన ఇయర్ ఎండ్ రిపోర్ట్‌లో తెలిపింది. అంటే... ఇది బాగా వర్క్ అవుట్ అయింది అన్నమాట.

*జోహార్* అనే పొలిటికల్ చిత్రానికి మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. *కృష్ణ అండ్ హిజ్ లీల*కి పేరు రావడంతో దాన్ని క్యాష్ చేసుకోవాలని ఆహా ఆప్ సిద్దు జొన్నలగడ్డ హీరోగా నటించిన *మా వింత గాథ వినుమా*ని స్ట్రీమ్ చేస్తే ... దానికి అత్యంత లో రేటింగ్స్ వచ్చాయి. సత్యదేవ్ నటించిన *గువ్వ గోరింకా* (అమెజాన్), రాజ్‌తరుణ్ మూవీ *ఒరేయ్ బుజ్జిగా* (ఆహా), పాయల్ రాజపుత్ నటించిన *అనగనగా ఓ అతిథి* (ఆహా) సినిమాలు కూడా తలనొప్పి మూవీస్ గానే గుర్తిపు పొందాయి.

## *OTT మూవీ ఆఫ్ ది ఇయర్*

అమెజాన్‌లో విడుదలయిన ఒక చిన్న చిత్రం *గతం* మంచి రేటింగ్స్ పొందింది. అలాగే, చాందిని చౌదరి, సుహాస్ జంటగా రూపొందిన *కలర్ ఫొటో* (ఆహా) సోషల్ మీడియాలో సూపర్ రెస్పాన్స్ తెచ్చు కొంది. జనం బాగానే కనెక్ట్ అయినట్లు కనిపించింది. ఇక అటు విమర్శకులు, ఇటు సాధారణ జనం మెప్పు పొందిన మూవీ మాత్రం... *మిడిల్ క్లాస్ మెలోడీస్*. ఆనంద్ దేవరకొండ హీరోగా కొత్త దర్శకుడు తీసిన ఈ మూవీ మరో *పెళ్లిచూపులు* అనిపించింది. చిన్న కథ, మెప్పించే కథనం, నటీనటుల ప్రతిభ అన్ని కలిపి... బెస్ట్ OTT మూవీ ఆఫ్ ది ఇయర్‌గా నిలిపాయి.

## *పెద్ద సినిమాలు ఢమాల్*

ఈ చిన్న సినిమాలతో పాటు మూడు పేరొందిన స్టార్ల సినిమాలు కూడా డైరెక్ట్‌గా అమెజాన్, నెట్ ఫ్లిక్స్ లలో స్ట్రీమ్ అయ్యాయి. కానీ వాటికి వచ్చిన రెస్పాన్స్ మాత్రం వెరీ పూర్. ముందుగా నాని నటించిన *వి* విడుదలైంది. ఈ సినిమా రిలీజ్‌కి ముందు చాలా హైప్ దక్కింది. ఇది హిట్ అయితే ఇకపై మీడియం రేంజ్ సినిమాలన్నీ OTT బాట పడుతాయి అన్నారు. కానీ *వి* సినిమాకి అన్యూహంగా బాడ్ రివ్యూస్ వచ్చాయి. సాధారణ జనం నుంచి కూడా అదే స్పందన. అమెజాన్ ఇయర్ ఎండ్‌లో రిలీజ్ చేసిన టాప్ వ్యూయర్షిప్ డేటాలో కూడా *వి*కి చోటు దక్కలేదు. అలాగే, జనవరి ఒకటో తేదీన సినిమా థియేటర్లో విడుదల చేస్తే రిజల్ట్ సేమ్. అంటే... *వి* అన్నిరకాలుగా ఫ్లాప్.

అనుష్క నటించిన నిశ్శబ్దం మరో పెద్ద రిలీజ్. ఇది కూడా అమెజాన్ ప్రైమ్‌లోనే విడుదల అయింది. అనుష్క సినిమా కావడంతో ఈ సినిమాకి కూడా చాలా హైప్ వచ్చింది. కానీ ఇది మరీ నాసిరకం థ్రిల్లర్ అని అందరూ గ్రహించారు. విమర్శకుల నుంచి, సాధారణ ప్రేక్షకుల నుంచి వచ్చిన స్పందన ఒకటే- బాడ్ మూవీ అని.

ఇలాంటిదే మరో తలనొప్పి చిత్రం... మిస్ ఇండియా. అమెజాన్ వాళ్లకేనా బుర్రలేనిది, మాకు కూడా తక్కువే అని నిరూపించుకోవాలనుకున్నట్లుంది నెట్ ఫ్లిక్స్ టీం. కీర్తి సురేష్ నటించిన ఈ సినిమాకన్నా టీవీ సీరియల్స్ నయం. స్టోరీ, నేరేషన్... అన్ని హారిబుల్. కీర్తి సురేష్ లుక్ కూడా ఘోరం. మహానటి సినిమాలో నటించి ఉత్తమ నటిగా జాతీయ అవార్డు అందుకున్న కీర్తి సురేష్... ఈ సినిమాలో నటన పరంగా కూడా క్లూ లెస్‌గానే కనిపించింది. ఈ సినిమా కన్నా ముందే ఆమె తమిళ్ సినిమా పెంగ్విన్‌తో ఓటిటి ప్రేక్షకులను పలకరించింది. అది కూడా అంతే. కంటెంట్‌పరంగా తలనొప్పి సినిమానే. ఇలా బ్యాక్ టు బ్యాక్ రెండు సినిమాలను ఓటిటి వేదికలపైకి తెచ్చి కీర్తి సురేష్ నిరాశపరిచింది.

ఇక అనువాద చిత్రాల్లో ది బెస్ట్ మూవీ మాత్రం... సూర్య నటించిన ఆకాశం నీ హద్దురా. ఇంకా చెప్పాలంటే... OTT డైరెక్ట్ సినిమాల్లో ఇదే బెస్ట్ మూవీ. సుధ కొంగర డైరెక్ట్ చేసిన ఈ సినిమా... ఎయిర్ డెక్కన్ వ్యవస్థాపకుడు గోపీనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కింది. కొన్నాళ్లుగా సూర్య సినిమాలు చూడాలంటే భయం వేస్తున్న తరుణంలో ఇది గొప్ప రిలీఫ్ ఇచ్చింది. సూర్యలోని నటుడిని మరోసారి ఆవిష్కరించారు సుధ కొంగర.


నయనతార అమ్మోరుగా నటించిన అమ్మోరు తల్లి కూడా పర్వాలేదనిపించింది.

## ఎనీ టైమ్ థియేటర్... ఆల్రెడీ ఫ్లాప్

ఇక ATT సినిమాల విషయానికి వద్దాం. ATT అంటే... ఎనీ టైం థియేటర్. ఆన్‌లైన్‌లో డబ్బులు పే చేసుకొని ఎప్పుడైనా చూసుకోవచ్చు అనే కాన్సెప్ట్ ఇది. అంటే థియేటర్‌కి వెళ్లి మనం ఎలా టికెట్ కొని చూస్తామో, అలా ఒక సినిమాకి ఆన్‌లైన్‌లోనే డబ్బులు చెల్లించి మన ఇంట్లోనే మూవీని చూడొచ్చు అన్న మాట. హోమ్ థియేటర్‌లో కొత్త సినిమా చూసే వెసులుబాటు. కాన్సెప్ట్ మంచిదే. కానీ ఈ ప్రయోగం వికటించింది.

రామ్‌గోపాల్‌వర్మ తన సహజ శైలిలో పవర్ స్టార్, క్లైమాక్స్, కరోనా వైరస్ వంటి సినిమాల గురించి హడావిడి చేసి, వివాదాలు సృష్టించి ఈ ATT పద్ధతిలో విడుదల చేశారు. పవర్ స్టార్ అనే సినిమాకి మాత్రం బాగా క్రేజ్ వచ్చింది. పవన్‌కళ్యాణ్ బయోపిక్ అన్నట్లుగా ప్రచారం చేసి మంచి హైప్ తెచ్చుకున్నారు వర్మ. అయితే, వర్మ పద్ధతి అంతా ఇప్పుడు హైప్ తప్ప డెప్త్ లేని వ్యవహారం కాబట్టి జనం వెంటనే ఆ వైపు చూపు వెయ్యడం మానేశారు.

వర్మ పద్ధతిలోనే పరాన్నజీవి, రాంగ్ గోపాల్ వర్మ వంటి సినిమాలు కూడా ATTలో విడుదలయ్యాయి. ఈ రెండూ కూడా వర్మని టార్గెట్ చేసి తీసినవే. కానీ ఆన్‌లైన్‌లో టికెట్‌లు మాత్రం తెగలేదు. అలాగే, రేసులో తాము ఎక్కడ వెనుకబడుతామో అన్న హడావిడిలో అల్లు అరవింద్ గ్రూప్‌కి చెందిన టీం 'ఫ్రైడే మూవీస్' అనే ఒక ATT కంపెనీ పెట్టి ఎం.ఎస్. రాజు తీసిన అడల్ట్ సినిమా డర్టీ హరిని విడుదల చేశారు. ఇది కూడా బెడిసికొట్టింది. దాంతో ఈ పద్ధతికి 2021లో శుభం కార్డు పడేలా ఉంది. ❀



UNDAVALLI CONSTRUCTIONS

# PAY 10% NOW

# 0% INTEREST TILL POSSESSION

**668 LUXURY APARTMENTS**

APRERA APPROVED

2 Bhk, 3 Bhk, 4 Bhk & 4 Bhk Duplex from
1200 SFT – 4160 SFT LUXURY FLATS



## JUST A FEW MINUTES DRIVE FROM VIJAYAWADA AND AP SECRETARIAT

Club House / Swimming Pool / Kids Pool / Multi-Purpose Function Hall / Mini Theatre
Amphitheatre / Cafeteria / Well Equipped Gymnasium / Aerobics / Meditation Hall / Jogging Track
Yoga Room / Health Spa / Children's Play Area / Outdoor Cricket Court / Basket Ball Court
Badminton Court / Shuttle Court / Elder Parks / Squash Court / Table Tennis / World Class Sports






Design By CREATIVE ETHICS.COM +91 9032932953 (INDIA)

SRIVALLI PRAVAS
*Your Heaven on Earth*

# LETS YOUR DREAMS COME TRUE

**on VJA - GNT National Highway at KAZA TOLL PLAZA**

Bank Loans Available

+1 314 256 9132 (USA) 88 99 11 8888 (INDIA) sales@ucpl.io www.ucpl.io